వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 04, మార్చి 2025 16 పేజీలు



# టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టీయు అభ్యర్థి..
# శ్రీపాల్‌రెడ్డి విజయం

2 లో..

**వరంగల్ ప్రతినిధి, మార్చి 03, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగింది. వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ, టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 24135 ఓట్లుకు గాను 23641 ఓట్లు చెల్లినవిగా అధికారులు గుర్తించారు. దాదాపు 494 ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ ఫిగర్ 11821 ఉండగా... మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లను కలుపుకుని శ్రీపాల్ రెడ్డికి 6165 ఓట్లు రాగా నర్సిరెడ్డికి 4946 ఓట్లు వచ్చాయి.

- అలుగుబెల్లి నర్సిరెడ్డి పై విజయం
- రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపు
- ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి
- సంబరాల్లో పిఆర్టియు నాయకులు

గెలుపునకు కావల్సింది 11822 ఓట్లు కావడంతో 5657 ఓట్ల దూరంలో శ్రీపాల్ రెడ్డి నిలిచిపోయారు. ఈ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 19 మంది బరిలో ఉండగా 17 మందిని ఎలిమినేట్ చేశారు. రెండో స్థానంలో నిలిచిన సిట్టింగ్ ఎమ్మెల్సీ, టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డికి 8448

16వ పేజీలో...



# ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు..
# నిరంతర పర్యవేక్షణ

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



# హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ అభివృద్ధి

- త్వరలో టూరిజం హబ్ గా వరంగల్...
- పదేండ్లు బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉండి ఏం తెచ్చాశాయి
- మామూనూర్ ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకురాలేదో జవాబు చెప్పాలి

2 లో..




2 లో..

# రేషన్.. మాఫియా!

## జిల్లాలో భారీగా రీసైక్లింగ్ బియ్యం..!

- -లోకల్ మిల్లులకు తరలిస్తున్న రేషన్ బియ్యం..
- -అక్రమ వ్యాపారానికి తెరలేపిన మిల్లర్లు
- -రేషన్ డీలర్లతో రేషన్ బియ్యం డీల్..
- -గ్రామాలల్లో కూలీలతో రేషన్ బియ్యం కొనుగోలు
- -అధికారుల కంటితుడుపు తనిఖీలు..
- -కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి
- -మాముళ్ల మత్తులో ఆయా శాఖల అధికారులు..?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం మిల్లర్ల మాయజాలంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పక్కదారి పడుతుంది. మొన్నటి వరకు సరిహద్దు రాష్ట్రమైన మహరాష్ట్రకు రేషన్ బియ్యం భారీగా సరఫరా అయ్యింది. కానీ ప్రస్తుతం కొత్తరకంగా దళారులు అవతారమెత్తి భారీగా ప్రభుత్వ ఖాజానాను దోచుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు అనేక చర్యలు చేపట్టినప్పటికినీ కొంతమంది దళారులు తమదైన స్టైల్‌లో అక్రమదందాకు జిల్లాలో తెరలేపారు. రేషన్ బియ్యాన్ని జిల్లాలోని రైస్‌మిల్లులకే పంపిస్తూ సోమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యం బస్తాలను మార్చేసి గోదాంలకు తరలిస్తు సోమ్ము చేసుకుంటున్నారనే అనేక ఆరోపణలు ఉన్నాయి. కాగా సివిల్ సప్లై అధికారులు మాత్రం కంటితుడుపు చర్యలు చేపట్టుతుండడంతో రేషన్ దందాకు అడ్డుకట్ట వేయలేకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్నచందంగా తయారైంది. ప్రజాపంపిణీ సక్రమంగా జరుగకపోవడంతో దళారులకు రేషన్ బియ్యం పక్కదారి పట్టించడంలో పని సులభతరమైపోయింది.

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ఇప్పటికే జిల్లాలోని మండలాల్లో గల రేషన్ దుకాణాలల్లో రూ.10కే లబ్దిదారుల నుండి రేషన్ బియ్యంను అక్కడికక్కడే కొనుగోలు చేస్తున్నారు. కొంతమందికి ఏకగా ఓటిపి రూపేనా అడిగి తెలుసుకుంటూ వారి ఫోన్ పే, గుగూల్ పే లతో ఆన్‌లైన్ చెల్లింపులకు పాల్పడుతూ మిల్లులకు అట్టి బియ్యంను తరలిస్తూ సోమ్ము చేసుకుంటున్నారు. దీంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీగా రేషన్ బియ్యం రీసైక్లింగ్ పేరిట జోరుగా దందా జరుగుతుంది. ప్రతి నెలా ఇతతంగం అంతా జరుగుతున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు నియంత్రించాల్సింది

## రేషన్.. మాఫియా!

(మొదటి పేజీ తరువాయి..)

పోయి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని జిల్లాలో చర్చించుకోవడం గమనార్హం. ఇంత బాహటంగా రేషన్ బియ్యం మిల్లులలో రీసైక్లింగ్ జరుగుతుంటే చర్యలు చేపట్టడంలో అధికార యంత్రాంగం ఎందుకు విఫలమైందనే మీమాంసం అందరిలో నెలకొని ఉంది. జిల్లాలో ఈదందాకు తెరలేపిన దళారులు ఎక్కడికక్కడినా అధికారులతో అడ్డుపడకుండా సెటిల్ చేసుకున్నట్లు టాక్ నడుస్తోంది. అంతేగాకుండా గ్రామాలలో రేషన్ బియ్యం కోసం చిరు వ్యాపారులుగా మారిన దళారులు లబ్దిదారుల వద్ద నుండి రేషన్ బియ్యంను కొనుగోలు చేసి వాటిని రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. ఆపై అక్కడ నిల్వ చేసి మిల్లర్లు తిరిగి సివిల్ సప్లై గోదాంలకు తరలిస్తున్నారు. తిరిగి అక్కడి నుండి ఎంఎస్ఓ పాయింట్ల ద్వారా రేషన్ దుకాణాలకు చేరుకొని లబ్దిదారులకు అందుతుండడం గమనార్హం. ఇటు అటు ఎటైనా సరే తిరిగి రేషన్ బియ్యం మాత్రం రైస్ మిల్లులకే చేరుతున్నాయి. ఇట్టి దందా పెద్ద వ్యాపారంగా మారినా కానీ అధికారులు మాత్రం లైట్ తీసుకోవడం వెనుక అనేక అనుమానాలకు తావునిచ్చినట్లు అవుతుంది. మరో పక్క తనిఖీల పేరుతో కాలం గడుపుతూ వారి మామ్ముళ్లతో ఎంజై చేస్తున్నారని కొంతమంది చర్చించుకోవడం జిల్లా సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామాలలో సేకరించిన రేషన్ బియ్యంను, రేషన్ దుకాణాలలో సేకరించిన రేషన్ బియ్యంను మధ్యలో వీటికి ఒక డెన్‌గా ఏర్పాటు చేసుకొని గతంలో మహారాష్ట్రకు తరలించేవారు. కానీ ప్రస్తుతం నేరుగా జిల్లాలోని రైస్ మిల్లులకే రేషన్ బియ్యం తరలిపోతుంది. దీంతో మహారాష్ట్రకు రేషన్ బియ్యం అక్రమ రవాణా నిలిచిపోయింది. ఇక్కడ అక్కడ అని కాకుండా ఏప్రాంతంలో అందుబాటులో ఉన్న రైస్ మిల్లుల్లో అక్కడే నిల్వలు చేసుకుంటున్నారని సమాచారం. ఇంతటి పెద్ద దందాకు తెరలేపిన దళారులపై అధికారులు కానీ, ప్రభుత్వ యంత్రాంగం గానీ చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారనే చెప్పుకోవచ్చు. అంతేగాకుండా రైస్ మిల్లులో సిఎంఆర్ బకాయిలు ఉన్న కొంతమంది మిల్లర్లు అక్రమ పీడీఎస్ బియ్యం వ్యాపారులతో ములాఖత్ అయి అట్టి శాఖల అధికారులు, సిబ్బంది సహకారంతో యధేచ్చగా దందా సాగిపిస్తున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ బియ్యం దళారులకు మాత్రం కోట్లలో దందా తెచ్చిపెట్టింది. దీంతో దళారుల మోములలో ఆనందం ఇంత అంతలేదనే చెప్పుకోవచ్చు. రూపాయలు 10నుండి 15వరకు కొనుగోలు చేసిన రేషన్ బియ్యంను వ్యాపారి మాత్రం రూ.25వరకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా రైస్ మిల్లర్లకు కూడా ఇదే తరహలో అమ్మడం విశేషం. దీంతో ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం లక్షలు, కోట్లలో దళారులు దండుకుంటు సొమ్ము చేసుకుంటూ ఐపై జీవితాలను అనుభవిస్తున్నారు. ఇట్టి విషయాల్లో మాత్రం అక్రమార్కులపై చట్టపరంగా గట్టి చర్యలు చేపట్టడంలో విఫలం అయ్యారు. టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లై, విజిలెన్స్ అధికారులు దగ్గరుండి ఈదందాను నడిపిస్తున్నట్లు జిల్లాలో పెద్ద టాక్ నడుస్తోంది. అయినను తమకేం టన్నట్లుగా అధికారులు వ్యవహరించడం కొసమెరుపు. ఇట్టి దందా సుమారుగా రెండు, మూడు నెలలుగా సాగిస్తున్నప్పటికీ అధికారుల ఉదాసీనత వ్యవహారం మూలంగా దందాను మాత్రం నిలుపుదల చేయడం లేదు. రైస్ మిల్లర్లు మాత్రం తమకేంటని అదే పనిగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ రీసైక్లింగ్ చేస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు ఉన్నాయి.

# హైదరాబాద్‌కు ధీటుగా వరంగల్ అభివృద్ధి

హన్మకొండ బ్యూరో. మార్చి 3.(ప్రభాత వార్త)



వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా హమమకొండ డిసిసి భవన్ నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎంపీ కడియం కావ్య , మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , సహచర ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలసి వరంగల్ ఎయిర్పోర్ట్ అనుమతులు తీసుకురావడం కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్ పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.... అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామునూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపిందన్నారు.... 10 సంవత్సరాలల్లో సిటిలో అండర్ డ్రైనేజ్ తీసుకురాని మీరు ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వారు ఎయిర్ పోర్ట్ తీసుకు వచ్చిను అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు. పది సంవత్సరాలు బిజెపి మరియు ఆర్ఎస్ ప్రభుత్వం కలిసి అధికారంలో ఉండి ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకు రాలేదో ముందు జవాబు చెప్పండి వరంగల్ నగర అభివృద్ధిలో పదేళ్లలో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న సెంట్రల్ జైలు ను కొలగొట్టి కమిషనల కోసమే 24 అంతస్తుల భవనంతో ఆసుపత్రి పనులు నిర్మాణం చేస్తోంది అని అన్నారు. ఎన్నికలకు ముందు మేము హామీ, ఎం.పి. ఎన్నికలు అయిపోయాక ఆ హామీని నెరవేర్చం.ఇచ్చి భూసేకరణ చేయడం కోసం చేయడానికి 205 కోట్లు ఇచ్చి జి.ఓ. విడుదల చేసాం అని అన్నారు.ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పటు అవుటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్ అమలు చేస్తాం అన్నారు.ఈ రోజు మీరు మాట్లాడుతుంటే సిగ్గనిపిస్తుంది. ఒకసారి గుర్తు చేసుకోండి మీరు వరంగల్ వచ్చినప్పుడల్లా అమలుకు నోచకొని ఎన్ని హామీలు ఇచ్చారో గుర్తు చెయ్యమంటార అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రేవంత్ రెడ్డి కృషి వల్లనే మామునూర్ ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఇప్పుడు కాజీపేట్ కు రైల్వే డివిజన్ తేవడానికి ఢిల్లీ కి వెళ్తున్నాం అని ఎయిర్పోర్ట్ విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్ట్ నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ను సిద్ధం చేయాలని ఎయిర్పోర్ట్ అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది అన్నారు. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది ఆభూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్ల, భవనాల శాఖ వెల్లడించింది అన్నారు. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ ఖిరెక్కలుఖి రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్ట్ నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది అన్నారు... కాంగ్రెస్ పార్టీ ని పాకిస్తాన్ తో పోల్చడం చాలా బాధాకరం. ఢిల్లీ లో అంబేద్కర్ బొమ్మ తీసివేయడం చాలా దుర్మార్గం. మా నాయకులు గ్రౌండ్ నుండి వచ్చారు. విద్య, వైద్యం మీద కూడా చాలా ఇంట్రెస్ట్ చూపెటడుతున్నాము. రైతు రుణమాఫి అన్నీ చేస్తున్నాము. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఆస్తులు కూడా బెట్టుకున్నారు సీఎం, డిప్యూటీ సిఎం మంత్రులు ఒక గొప్ప నిబద్ధతో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు.మమునూరు విమానాశ్రమం రైతులతో పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మరియు నేను స్వయంగా రైతులతో మాట్లాడి వారి ఒప్పించి మీకు తగిన న్యాయం చేస్తాం అన్నారు.... మా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అందరం కలిసి కట్టుగా పని చేస్తున్నాము అన్నారు ...వరంగల్ సీపీ అంబర్ కిషోర్ జా కి విజప్తి చేస్తున్న మొన్న ఎలక్షన్ కోడ్ ఉన్న కూడా బిజెపి నాయకులు టెంటులు వేసుకొని సంబరాలు జరుపుకున్నారు వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేసి పెట్టుబడిదారులను సకల సౌకర్యాలు కల్పిస్తడం తో సౌత్ కొరియా దేశం నుంచి పెట్టుబడారులు పెట్టేందుకు వస్తున్నారు అన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం

(మొదటి పేజీ తరువాయి..)



ఓట్లు, పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి 11099 ఓట్లు వచ్చాయి. దీంతో సమీప ప్రత్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిపై పింగళి శ్రీపాల్ రెడ్డి 2651 ఓట్లతో గెలుపొందారు. పింగళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించినట్లు ఆర్వో, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారికంగా ప్రకటించింది. ఎన్నిక నియామక పత్రాన్ని అందజేశారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ రాత్రి 10 గంటల వరకు సుమారు 14గంటలు కొనసాగింది. మొత్తం 18 రౌండ్లలో కొనసాగిన లెక్కింపు పూర్తయింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 250 మంది సిబ్బంది, మూడు షిఫ్టులలో పాల్గొన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను పోలీసులు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు 530 మంది పోలీసు సిబ్బంది, సీఐలు, ఎస్ఐ, ఎస్పీ శరత్ చంద్ర, అడిషనల్ ఎస్పీ మోనిక, డీఎస్పీ శివరాం రెడ్డిలు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎవరికి గెలుపుకోటా ఓట్లు రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. ఎలిమినేటెడ్ లో భాగంగా మొదటి అభ్యర్థి చలిక చంద్రశేఖర్ 1ఓటు, రెండో అభ్యర్థి కంటె సాయన్న 4ఓట్లు, మూడో అభ్యర్థి బంక రాజు 7ఓట్లు, నాలుగో అభ్యర్థి పురుషోత్తం రెడ్డి తలకొల 11ఓట్లు, ఐదో అభ్యర్థి లింగిడి వెంకటేశ్వర్లు 17 ఓట్లు, ఆరో అభ్యర్థి అర్వ స్వాతి 19ఓట్లు, ఏడో అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల 24, ఎనిమిదో అభ్యర్థి జంగిటి కైలాసం 26, తొమ్మిదో అభ్యర్థి తాటికొండ వెంకట్ రాజయ్య 36 ఓట్లు, పదో అభ్యర్థి చంద్రమోహన్ ఏలే 100, పదకొండవ అభ్యర్థి జె. శంకర్ 114, పన్నెండవ అభ్యర్థి దామెర బాబురావు 128, పదమూడో అభ్యర్థి డాక్టర్ కోలిపాల వెంకటస్వామి 422, 14వ అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ 2141 ఓట్లు, 15వ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి 2645 ఓట్లు, 16వ అభ్యర్థిగా పూల రవీందర్ 3992 ఓట్లు, 17వ అభ్యర్థిగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి 6034 ఓట్లు సాధించారు. మిగిలిన ఇద్దరు అభ్యర్థులలో సిట్టింగ్ ఎమ్మెల్సీ, టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి 8448 ఓట్లు, పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డికి 11099 ఓట్లు వచ్చాయి. దీంతో అలుగుబెల్లి నర్సిరెడ్డిపై పింగిలి శ్రీపాల్ రెడ్డి 2651 ఓట్లతో గెలుపొందారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని అంగీకరిస్తున్నానని తెలిపారు. గెలిచిన అభ్యర్థి ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడాలని సూచించారు. ఓడిపోయినందుకు తనకు బాధలేదని, ఉపాధ్యాయులు తనను రెండో సారి గెలిపించాలని అనుకోలేదేమోనని వెల్లడించారు.. విస్తృతంగా ప్రచారం నిర్వహించినా కూడా ఎందుకు ఓడిపోయానో ఉపాధ్యాయులకు తెలుసని పేర్కొన్నారు.ఈవిజయం ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆత్మగౌరవానికి సంకేతంఈవిజయం ఉపాధ్యాయులు, అధ్యాపకుల ఆత్మ గౌరవానికి సంకేతం అని పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పాఠశాల, ఉన్నత విద్య కోసం కృషి చేస్తానని, దేశంలోనే మోడల్ గా తెలంగాణా రాష్ట్రాన్ని నిలుపుతామన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఓటు వేసిన ప్రతిఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అప్పుల బాధతో మహిళా కౌలు రైతు ఆత్మహత్య

దుగ్గొండి, మార్చి 3, ప్రభాతవార్త

అప్పుల బాధతో మహిళా కౌలు రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన దుగ్గొండి మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన గంధం లక్ష్మి(52) మొగిళి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారికి వివాహాలు అయ్యాయన్నారు. మొగిళి గొర్రెలు, బర్రెల వ్యాపారం చేస్తున్నాడు. ఆ వ్యాపారంలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకునేందుకు భార్య భర్తలు ఇద్దరు కలిసి ఇదే గ్రామంలో ఐదు ఎకరాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఇందులో మూడు ఎకరాలు మిరప, రెండు ఎకరాలు మొక్కజొన్న పంటలు సాగు చేశారన్నారు. కొన్ని రోజుల క్రితం మిరప పంట కోయగా దిగుబడి పూర్తిగా తగ్గిందన్నారు. కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రాలేదంటూ పశువుల వ్యాపారం, ఇటు



వ్యవసాయంలో పదిలక్షల అప్పు అయిందన్నారు. వాటిని ఎలా తీర్చాలో తెలియక ఫిబ్రవరి 27న ఇంట్లో ఎవరు లేని సమయంలో లక్ష్మి పురుగుల మందు తాగి భర్త గమనించి నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

దుగ్గొండి, మార్చి 2, ప్రభాతవార్త



మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన బొమ్మెన ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని కుమారులు బొమ్మెన సాంబయ్య, బొమ్మెన పైడిలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సోమవారం పరామర్శించి ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్‌లు కందికొండ రవీందర్, పాశం పోశాలు, మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, నాయకులు కుదుతులా రాజీరు. చల్ల కిషన్, బూసారి రమేష్, మోర్తాల రఘు, నల్లబెల్లి శోభన్, బోయిన రవి, బూస మొగిళి తదితరులు పాల్గొన్నారు.

## వినికిడి సమస్యను సకాలంలో గుర్తించాలి



చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త

వినికిడి సమస్యలతో బాధ పడుతున్న వారిని సకాలంలో గుర్తించటం ద్వారా వారిని చెవి సమస్య నుండి దూరం చేయవచ్చని వైద్యాధికారి డా.సరోజ అన్నారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు చిన్న పిల్లల్లో ఈ సమస్యను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి వైద్యుల సలహాలతో సమస్యను అధిగమించవచ్చునని అన్నారు. వైద్యుల సలహా మేరకు వినికిడి యంత్రాలు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సువార్త, స్టాఫ్ నర్సు హేమలత, ఫార్మసిస్టు లీలారాణి, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## సిద్దార్థలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశం

చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్య సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. సమాజంలో విద్యార్థులు ఆదర్శంగా ఉండాలన్నారు. బాల్యం నుండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి, మేడి రమేష్‌గౌడ్, దామెర గణేష్, వల్ల వేణు, గుగులోతు భద్రు, వైదనాల రాజు, కళ్యాణ్, ఆరె రాజు, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం పాలక వర్గం రద్దు

చెన్నారావుపేట, మార్చి 3, ప్రభాతవార్త

చెన్నారావుపేట సహకార సంఘం పాలక వర్గం రద్దు చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వం సహకార సంఘాల గడువు ముగియడంతో ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గం గడువును ఆరు నెలలు పొడిగింపు చేయడం జరిగిందని కాగా చెన్నారావుపేట ప్రాథమిక సహకారంలో అక్రమాలపై పలువురు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పాలకవర్గంను తొలగింపు చేసి ప్రత్యేక అధికారి పాలనకు అప్పగించడం జరిగిందని డీసీవో నిరజ తెలిపారు. సంఘం ప్రత్యేక అధికారిగా ఈగ వెంకటేశ్వర్లుకు బాధ్యతను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు జైలు శిక్ష

నర్సంపేట, మార్చి 3, ప్రభాతవార్త

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు సిఐ రమణమూర్తి తెలిపారు. 26 ఫిబ్రవరిన నర్సంపేటలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కల్లెపు అరవింద్(36), వలబోతుల నాగరాజు(30) పట్టుబడినట్లు వీరిని సోమవారం కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్ష్మీనారాయణ జరిమానా విధించి జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు అప్రమత్తంగా వాహనం నడపడంతో పాటు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

## వధువరులను ఎమ్మెల్యే ఆశీర్వాదం

నెక్కొండ, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని అప్పలరావుపేట గ్రామానికి చెందిన మచ్చ వీరన్న మేనకోడలు రిషికరాణి-శ్రీకాంత్ నూతన వధువరులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేతో పాటు పిసిసి మెంబసర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, ఈదునూరి ప్రభాకర్, షబ్బీర్, అన్వర్, నాగయ్య, మహ్మద్ అఫ్జల్ పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ పథకంలో జాప్యంపై కేంద్రమంత్రికి ఫిర్యాదు

నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త

కరీంనగర్ కేంద్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు తడుక వినయ్‌గౌడ్ వారి ఆధ్వర్యంలో హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో మండల పరిషత్ అధికారులు, బ్యాంకు అధికారులు చేస్తున్న జాప్యం గురించి కేంద్రమంత్రి బండి సజయ్ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రమంత్రి జిల్లా కలెక్టర్‌కి ఫోన్ చేసి విశ్వకర్మ పథకంలో ఎటువంటి ఆలస్యం చేయకుండా పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్‌ను లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి, గుగులోతు తిరుపతి, దికొండ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

దుగ్గొండి, మార్చి 3, ప్రభాతవార్త



మండల కేంద్రం ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు తరగతులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాటాలు భోదించి పలువురిని ఆకట్టుకున్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. ప్రధానోపాధ్యాయులుగా కక్కెర్ల సంజన, పీఈటీగా తరుణ్ తదితర ఉపాధ్యాయులుగా పులుచేరు జోసఫ్, కాగితాల రిషి, యాదగిరి హిమవర్షిణి, ఈదునూరి లక్కి, ముత్యాల ఆశిష్, ఆడెపు నిహారిక, వెంకటేష్, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులు సతీష్‌కుమార్, రాజమణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన దొంతి అవియుక్త్‌రెడ్డి

నల్లబెల్లి, మార్చి 3, ప్రభాతవార్త



మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు నేత దొంతి అవియుక్త్‌రెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేషన, మాలోతు మోహన్, బత్తిని వమేష్, బేతి భరత్,స్వామి, రవి, బిక్షపతి, కళ్లపెల్లి రాజేష్, అరవింద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 3 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. తమిళనాడులోని పెరియార్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు. క్రీడాకారులకు ఉపకులపతి ఆచార్య కే ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అభినందనలు తెలిపారు.

# కాటారం వార్త

## గుడుంబా పట్టివేత

కాటారం(మహాదేవపూర్), మార్చి 3, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామానికి చెందిన కావుల శ్రీశైలం అను వ్యక్తి తన ఇంట్లో నిషేధిత గుడుంబా అక్రమంగా విక్రయిస్తున్నాడని మహాదేవపూర్ ఎస్సై కి నమ్మదగిన సమాచారం రాగా, వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో యుక్తంగా కావుల శ్రీశైలం ఇంట్లో తనిఖీ చేయగా పది లీటర్ల నిషేధిత గుడుంబా దొరికినట్లు తెలిపారు. వెంటనే మహాదేవపూర్ ఎస్ఐ అట్టి గుడుంబాను స్వాధీనపరచుకొని, పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మహాముత్తారం, మార్చి 3, ప్రభాతవార్త



మహా ముత్తారం మండలం సింగారం గ్రామానికి చెందిన తిర్రీ వంశీ (33) పురుగుల మందు తాగి మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. ఆదివారం సాయంత్రం వంశీ పురుగుమందు తాగగా.. కుటుంబీకులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం వంశీ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మద్యానికి బానిస కావడంతో వంశీ భార్య మందలించినట్లు సమాచారం. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాముత్తారం పోలీసులు తెలిపారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ

### ఒకరు మృతి

### ఇద్దరికీ తీవ్ర గాయాలు

భూపాలపల్లి రూరల్, మార్చి 03, ప్రభాతవార్త:



కమలాపూర్ రాంపూర్ రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టాయి.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి ఎనిమిది గంటలకు మీనాజీపేటకు చెందిన పింగిలి రాజిరెడ్డి, పంబపూర్ చెందిన సతీష్ ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా రాంపూర్ సమీపాన ఎదురెదురుగా ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి వారిని వెంటనే స్థానికులు అంబులెన్స్ ద్వారా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సాంబశివరావుకు శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 3 ప్రభాతవార్త :

నూతనంగా వివేకానంద రీసర్చ్ స్కాలర్స్ హాస్టల్ కి జాయింట్ డైరెక్టర్‌గా నియమితులైన ఎకనామిక్స్ విభాగపు కాంట్రాక్ట్యువల్ లెక్చరర్ డాక్టర్ అంకశాల సాంబశివ రావుని ఎకనామిక్స్ విభాగంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మందా వీరస్వామి, డాక్టర్ వడ్డేపల్లి మధు, డాక్టర్ ఆరూరి రంజిత్, డాక్టర్ మోహన్‌రెడ్డి, మంద నరేష్, మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి

### మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్

### ఎన్కపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్..

కాటారం(మహాదేవపూర్), మార్చి 3, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో సోమవారం ఉదయం మహాదేవపూర్ పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఏమైనా కనిపిస్తే వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాహన పత్రాలను పరిశీలించారు. నెంబర్ ప్లేటు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానా విధించారు. అనంతరం గ్రామంలో సెంటర్ వద్ద గ్రామస్తులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ ఎస్సై కే .పవన్ కుమార్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల



పరిరక్షణకు అందరూ సహకరించాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మైనర్లకు బండి ఇవ్వవద్దని, గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే మహాదేవపూర్, కాటారం మండలాల పరిధిలో లో గల అడవులలో పెద్దపులి సంచరిస్తుందని ఫారెస్ట్ అధికారులు గుర్తించినందున గ్రామస్తులు అడవుల్లోకి వెళ్ళవద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే నిషేధిత పదార్థాలైన గుడుంబాను, గుట్కాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత బాగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, హెడ్ కానిస్టేబుల్ పున్నం, కానిస్టేబుల్స్ చంద్రమోహన్, తిరుపతి మరియు తెలంగాణ స్పెషల్ పోలీసులు, గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రైతులు తమవంతుగా సహకరించాలి

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, మార్చి 3, ప్రభాతవార్త



మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి తమవంతుగా రైతులు సహకరించాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కోరారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ఇటీవల నిధులు మంజూరి కావడంతో హుటాహుటిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సోమవారం రోజున తమ నివాసంలో ఏర్పాటు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న గాడిపల్లి, గుంటూరుపల్లి, నక్కలపల్లి రైతులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి రైతులతో మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు నిర్మాణ పనుల అభివృద్ధికి భూములు కోల్పోతున్న ప్రతి రైతు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు సహకరించి తమరు కూడా భాగస్వాములు కావాలని, తమరు అధికారులకు ఎటువంటి ఇబ్బందులు కలగజేయవద్దని ప్రతి రైతు సంతృప్తి పడేలా నష్టపరిహారం ఇప్పిస్తామని రైతులకు ఆయన హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్లే మామునూరు ఏయిర్‌పోర్టు భూసేకరణ వెనక్కి వెళ్లడం జరిగిందని ఆయన ఆరోపించారు. ఇన్నేండ్లకు మళ్లీ ఎయిర్‌పోర్టు వరంగల్‌కు వచ్చిందంటే అది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే అని దీనిలో భాగంగానే ఈ మూడు గ్రామాల రైతులు భాగస్వాములు కావాలని వారి యొక్క ఈ మూడు గ్రామాల రైతుల సహకారం చిరకాలంగా వారి పేరు ప్రతిష్టలు చిరకాలంగా ఉంటాయని ప్రతి రైతు అభివృద్ధికి సహకరించాలని ఆయన పదే పదే వేడుకున్నారు.

## యూనివర్శిటీ అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యం కావాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 3 ప్రభాతవార్త :



యూనివర్శిటీ అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యం కావాలని కోరుతున్నట్లు కేయూ స్టూడెంట్ లీడర్స్ తెలిపారు. సోమవారం జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్ రాజునాయక్ గుగులోత్, జాతీయ పరిశోధకులు లోక్ వినోద్‌నాయక్, టిటిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసారు. కాకతీయ యూనివర్సిటీకి మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంలో యూనివర్సిటీ హాస్టల్ పరిస్థితిని గమనించి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థుల సౌకర్యార్థం సుమారు 20కోట్ల రూపాయలతో రాబోయే నెలరోజుల్లోనే బడ్జెట్లో సాంక్షన్ చేయిస్తానని మాట ఇచ్చి గౌరవ యూనివర్సిటీ ఉపకులపతితో మాట్లాడుతూ ఇంకా యూనివర్సిటీ విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా హాస్టల్ రిక్వైర్మెంట్ ఏది ఉన్న వెంటనే కొటేషన్ పంపియాలని కోరడం నిజంగా గర్వకారణం గర్వపడుతున్నామన్నారు. పేద విద్యార్థులపై జాటోత్ హుస్సేన్‌నాయక్‌కు ఉన్న నిబద్ధతపట్ల ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇతర రాజకీయ నాయకులు కూడా కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నామని వారు తెలిపారు.

# ఆకేరు వాగు ఎండింది అన్నదాత కడుపు మాడింది

### అన్నదాతలకు అండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పర్వతగిరి, మార్చి 3, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోకి ఆకేరు వాగుపై ఉన్న చెక్‌డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండి పోతుందని చేసేది ఏమి చావే మాకు శరణ్యం అని నీరు కోసం బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్న రైతులు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావుకి ఫోన్ చేసి గోడు వెళ్లబోసుకోగా వెంటనే స్పందించి పార్టీలకతీతంగా రైతుల కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఈఎన్సీ, ఎస్ఈ, ఈఈ, డీఈత తో ఫోన్ మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరారు. గ్రామానికి వెళ్లి వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి నీళ్ల వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ వర్ధన్నపేట



నియోజకవర్గంలో ఎండాకాలం కూడా చెరువులు మత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు. ఈ ఆకేరు వాగు చెక్‌డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని ఈ చెక్‌డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుందని ఈ చెక్ డ్యామ్ మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళ్లకల్లు, రావుఊరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం సోమారం జామస్థాన్‌పురం మడిపల్లి, గుర్తురు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు వెయ్యి ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు మాజీ వైస్ ఎంపిపి మాజీ ఎంపిపి కమలాపంతులు, మాజీ సర్పంచ్‌లు చింత పట్ల మారుతి సోమేశ్వరరావు, బండి సంతోష్, ఆమడగాని రాజుయాదవ్, విజయ్, మాదుగుల రాజు, ఎంపిటిసి పర్వతగిరి ఉపసర్పంచ్ మాజీ ఉపసర్పంచ్‌లు ఆమ్లానాయక్, నరేష్, సొసైటి డైరెక్టర్ లక్ష్మీనారాయణ, గడ్డి యాకయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యువత శక్తిని నిర్వీర్య పరుస్తున్న పాలకుల విధానాలు

## ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్

మార్చి 3, ప్రభాతవార్త బాలసముద్రం

:దేశ అభివృద్ధికి వెన్నెముక అయినా యువత శక్తిని పాలకుల విధానాలు నిర్వీర్య పరుస్తున్నాయని ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. సోమవారం అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్,వరంగల్ లో ఏఐఎఫ్ డి వై రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కర్ర రాజిరెడ్డి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనం సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినప్పటికీ సుదీర్ఘంగా పరిపాలించిన కాంగ్రెస్ పాలన 10 సంవత్సరాల పరిపాలన చేసిన బిజెపి పాలన తమ స్వార్థ ప్రయోజనాల కోసం దేశాన్ని రాష్ట్రాలను పరిపాలిస్తూ దేశ రాష్ట్రాల అభివృద్ధికి వెన్నెముక అయిన యువత శక్తిని నిర్వీర్య పరిచే మతోన్మాద ఆర్థిక విదేశీ విష సంస్కృతి లాంటి అనేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. యువత పూర్తిగా ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న మద్యపానం ధూమపానాలతో పాటు అంతర్గతంగా బలపడుతున్న డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడే విధంగా నేటి పాలకుల విధానాలలో స్పష్టం కానోస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే ప్రభుత్వాలు యువజన రంగాల అభివృద్ధిలో ఎలాంటి సమగ్రమైన విధానాన్ని రూపొందిస్తలేదని నేటి యువత ప్రభుత్వాల తప్పుడు విధానాలపై బలమైన యువజన ఉద్యమ నిర్మాణంతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సంవత్సరానికి కోటి



ఉద్యోగాల పేరుతో బిజెపి ప్రభుత్వం లక్ష ఉద్యోగాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసాలు చేసినప్పటికీ వారి మోసాలకు ప్రత్యామ్నాయంగా నేను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగ సమస్య యువజన సమస్య పరిష్కరిస్తాదని అధికారంలో తీసుకొస్తే గత ప్రభుత్వాల మాదిరిగానే కాంగ్రెస్ పాలన ఉందని దీనివలన యువజన అభివృద్ధికి ఎలాంటి ఉపకారం లేదని అన్నారు. ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ భృతి, గ్రామీణ నిరుద్యోగులకు సాగుభూమి పంపిణీ, ఉపాధి అవకాశాల కోసం ఏఐఎఫ్ డివై భవిష్యత్తు కార్యచరణను ఈ సమావేశం ప్రకటించిందని తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ,యువజన వ్యతిరేకంగా విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు నిరసన తెలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశం తీర్మానించినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర నాయకులు మంద రవి, నీల రవీందర్, డి. మధుసూదన్, జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## నాగుర్ల వెంకటేశ్వర్ల ను సత్కరించిన గందె వెంకటేశ్వర్లు

పరకాల మార్చి 3 (ప్రభాత వార్త )



వరంగల్ హన్మకొండ జిల్లా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నాగూర్ల వెంకటేశ్వర్ల ను అరుణ ఫర్టీలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ యజమాని గందే వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపి సర్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఫర్టిలైజర్స్ ,పెస్టిసైడ్స్, సీడ్స్ రంగంలో వరంగల్ హన్మకొండ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ కి ఎనలేని సేవలు అందిస్తూ ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తూ ఎరువుల పురుగుమందులు విత్తనంపై దుకాణాల యజమానుల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తూ వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాగూర్ల వెంకటేశ్వర్లుకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పై 25 శాంతం రాయితీని సద్వినియోగం చేసుకోండి

పరకాల మార్చి 3 (ప్రభాతవార్త )

అనాధికార లే అవుట్ల ప్లాట్లు, లే ఔట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, సెలవు రోజుల్లో కూడా ఓపెన్ చేసి ఉంటాయని దరఖాస్తుదారులకు ఏమైనా సందేహాలు ఉంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ లో తెలియజేసి తమ సందేహాలను నివృత్తి చేసుకొనగలరని తెలుపుతూ ఆన్ లైన్ సదుపాయం లేనివారు,ఆన్లైన్ పేమెంట్ పై అవగాహన లేనివారు ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లో ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చునని తెలియజేస్తూ ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ లో 25 రాయితీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కృతిమ గర్భాదరణ చేయడం వల్ల మేలు. పశువైద్యాధికారి డాక్టర్ సునీల్.

శాయంపేట, మార్చి 3 ,ప్రభాతవార్త:

లింగ నిర్ధారిత వీర్యంతో కృతిమ గర్భాదరణ చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ అన్నారు. సోమవారం గోపాల మిత్ర ఆధ్వర్యంలో మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు.



ఈ శిబిరానికి డాక్టర్ సునీల్ పాల్గొని 29 పశువులకు గర్భాదరణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపెర్వైసర్ ప్రకాష్ రెడ్డి గోపాలమిత్ర సుదర్శన్ ,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 10 ఏళ్లు బిజెపి బిఆర్ఎస్ పార్టీలు అధికారం లో ఉండి ఏం చేశాయి

మార్చి 3, ప్రభాతవార్త బాలసముద్రం

:వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సందర్భంగా హామమకొండ డిసిసి భవన్ నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఎంపీ శ్రీమతి కడియం కావ్య గారు, మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గారు, సహచర ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి కలిసి పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మరియు కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లతో కలసి వరంగల్ ఎయిర్పోర్ట్ అనుమతులు తీసుకరావడం కోసం కృషి చేసిన గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్ పంపిణి చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్కు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు జీఎంఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు. దీంతో మామునూరుకు జీఎంఆర్ అంగీకారం తెలిపిందన్నారు. 10 సంవత్సరాలల్లో సిటిలో అండర్ డ్రైనేజ్ తీసుకురాని మీరు ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ వారు ఎయిర్ పోర్ట్ తీసుకు వచ్చిన్రు అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని అన్నారు. పది సంవత్సరాలు బిజెపి మరియు ఆర్ఎస్ ప్రభుత్వం కలిసి అధికారంలో ఉండి ఎయిర్ పోర్ట్ ఎందుకు తీసుకు రాలేదో ముందు జవాబు చెప్పండి అని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధిలో పదేళ్లలో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న సెంట్రల్ జైలు ను కొలగొట్టి కమిషనల కోసమే 24 అంతస్థుల భవనంతో ఆసుపత్రి పనులు నిర్మాణం చేస్తోంది.ఎన్నికలకు ముందు మేము హామీ ఇచ్చిన విధంగా ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పటు అవుటర్ రింగ్ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మాస్టర్ ప్లాన్ అమలు చేస్తాం, ఈ రోజు మీరు మాట్లాడుతుంటే సిగ్గనిపిస్తుంది. ఒకసారి గుర్తు చేసుకోండి మీరు వరంగల్ వచ్చినప్పుడల్లా అమలుకు నోచుకోని ఎన్ని హామీలు ఇచ్చారో గుర్తు చెయ్యమంటారా ? కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది. రేవంత్ రెడ్డి కృషి వల్లనే మామునూర్ ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఇప్పుడు కాజిపేట్ కు రైల్వే డివిజన్ తేవడానికి ఢిల్లీ కి వెళ్తున్నాం. ఎయిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసింది. ఎయిర్పోర్టు నిర్మాణానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ను సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది, మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి. మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. ఇప్పటికే ఎయిర్పోర్టు పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది, ఆభూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది అన్నారు. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ ఖిరెక్కలుఖి రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్ క్రాఫ్టు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది అన్నారు... కాంగ్రెస్ పార్టీ ని పాకిస్తాన్ తో పోల్చడం చాలా బాధాకరం. ఢిల్లీ లో అంబేద్కర్ బొమ్మ తీసివేయడం చాలా దుర్మార్గం. మా నాయకులు గ్రౌండ్ నుండి వచ్చాడు. విద్య, వైద్యం మీద కూడా చాలా ఇంట్రెస్ట్ చూపెటడుతున్నాము. రైతు రుణమాఫి అన్నీ చేస్తున్నాము. కానీ కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు ఆస్తులు కూడా బెట్టుకున్నారు. మా సీఎం, డిప్యూటీ సిఎం మంత్రులు ఒక గొప్ప నిబద్దతో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు. మమూనూరు విమానాశ్రమం రైతులతో పరకాల ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మరియు నేను స్వయంగా రైతులతో మాట్లాడి వారి ఒప్పించి మీకు తగిన న్యాయం చేస్తాం అన్నారు. మా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు అందరం కలిసి కట్టుగా పని చేస్తున్నాము అన్నారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ జా కి విజప్తి చేస్తున్నాం, మొన్న ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా బిజెపి నాయకులు టెంటులు వేసుకొని సంబరాలు జరుపుకున్నారు. వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తునన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేసి పెట్టుబడిదారులను సకల సౌకర్యాలు కల్పిస్తడం తో సౌత్ కొరియా దేశం నుంచి పెట్టుదారులు పెట్టేందుకు వస్తున్నారు అన్నారు



ములుగు వార్త

## అయ్యప్ప విగ్రహ ప్రతిష్ట దిగ్విజయం కొరకు దీక్ష తీసుకున్న స్వాములు

ప్రభాత వార్త ఏటూర్ నాగారం



మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్మించిన అయ్యప్ప ఆలయంలో వి గ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని 16 4 2025 రోజున ఉదయం 11 గంటల 8 నిమిషాలకు దివ్య సుముహూర్తంను అయ్యప్ప ఆజ్ఞానుసారం వేద పండితులు నిర్ణయించినారు ఇట్టి అయ్యప్ప విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం దిగ్విజయం చేయాలని ధృఢ సంకల్పంతో, నేను సైతం స్వామి సేవలో అంటూ ముందుకు వచ్చి ఈరోజు ఉదయం హరిహర క్షేత్రం వరంగల్ లో మాలాధారణ దీక్ష తీసుకున్న అయ్యప్ప భక్తులు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొల్లా ని గౌరీ శంకర్ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ గురు స్వామి కోశాధికారి పర్వతాల లాలయ్య గురుస్వామి వసంత రమేష్ గురు స్వామి కునారపుసత్యనారాయణ గురుస్వామి బట్ట నరసింహారావు( బి ర బిర)గురుస్వామి మైనర్ గురుస్వామి ఎస్ టి ఓ రాజు స్వామి కార్తీక్ స్వామి ఆకుల రంజిత్ స్వామి సతీష్ స్వామి కుమార్ స్వామి శ్రీను స్వామి తదితర మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## యూరియా అధిక ధరను అరికట్టి రైతులకు సకాలంలో అందించాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎండి అంజాద్ పాషా.**

*ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో యూరియా అధిక ధరను అరికట్టి. సకాలంలో వరి పంట ఇతర రైతులకు వెంటనే అందించాలని. ములుగు జిల్లా వ్యవసాయ అధికారి గారికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈరోజు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లాలో అధిక వర్షాల వలన గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ సుమారు 40 వేల ఎకరాలలో వరి సాగు అయిందని. మొక్కజొన్న ఇతర పంటలు వేయడం మూలంగా యూరియా అవసరం రైతాంగానికి ఎక్కువ అయిందని. రైతాంగం బలహీనత ఆసరా చేసుకొని ఎక్కువ ధరకు సుమారు 300 నుండి 350 వరకు యూరియా వస్తాకు అమ్ముతున్నారని అన్నారు. కావున ములుగు జిల్లా రైతాంగను యూరియా సరఫరా చేసి రైతాంగమునకు సకాలంలో యాసంగి రైతులకు ప్రభుత్వ ధరకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు రైతు సంఘం నాయకులు. మోడెం రాజమోళి పోతిరెడ్డి సాంబయ్య మామిడి నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడలు

**జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు అందరూ తప్పకుండా పాల్గొనాలి**

**జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి శిరీష.**

*ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :*



ఈ నెల అనగా మార్చి 8 వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర గారి ప్రత్యేక అనుమతితో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో మన జిల్లాలోని అన్ని శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందికి మార్చి 5, 6 వ తేదీల్లో ఉదయం 10:00 గం. ల నుండి సాయంత్రం 05.00 గం. ల వరకు మహిళా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి శ్రీమతి శిరీష గారు తెలిపారు. జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో నిర్వహించే ఈ క్రీడలలో భాగంగా షటిల్, టెన్నికాయిట్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, అంత్యాక్షరి, క్యారమ్స్, చెస్, సింగింగ్ వంటి వివిధ ఇండోర్ మరియు ఔట్ డోర్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కావున ములుగు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఈ క్రీడల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఇట్టి క్రీడా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## తాటి చెట్లను నరికితే ఊరుకునేది లేదు

**తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**

*ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :*



అనుమతి లేకుండా మల్లంపల్లి గ్రామంలో పలుచోట్ల తాటి మరియు ఈత చెట్లను నరికి వేస్తున్నారు. తాటి మరియు చెట్లను నరుకుతే చట్టపర్యమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జిల్లాలో తాటి ఈత చెట్లను నరికిన వారిపై సెక్షన్ 27 ఆప్కారి చట్టం 1968 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ల పేరుతో తాటి ఈత చెట్లను ఇష్టారాజ్యంగా నరికి వేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై జిల్లాలో ప్రతి గ్రామంలో రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గీత కార్మికులకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని వేడుకున్నారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా తాటి మరియు చెట్లను నరికిన వెంటనే స్పందించాలని కోరారు.

## బుల్లోరా వాహనంలో తరలిస్తున్న పశువులను పట్టుకున్న

**ఎస్సై తాజుద్దీన్..**

*ఏటూరునాగారం రూరల్, మార్చి 03, ప్రభాత వార్త :*



సోమవారం ఉదయం ఏటూరు నాగారం పోలీస్ వారు ఐటీడీఏ ఆఫీస్ ముందు వాహనాలు తనిఖీ చేయుచుం డగా ఉదయం 06:00 గంటలకు ఏటూరు నాగారం నుండి హన్మకొండ వైపు వెళ్లుచున్న ఒక బొలెరో ట్రాలీనెం. టీఎస్ 24 గి 2494 గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 11 పశువులను (ఎద్దులను ) ఒక దానిపై ఒకటి కట్టివేసి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలించుచున్న డ్రైవర్ మోర్య శ్రీహరి తండ్రి లాల్సింగ్, కురవి, మహబూబాబాద్ మరియు ఓనర్ ఐన ఇస్లావత్ బాలు లపై ఏటూరునాగారం ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు సౌకర్యంగా చెరువె నుక రోడ్డు,,!!

**మేడారం నాయకుల చొరవతో మంత్రిరోడ్డు మంజూరి, హర్షం వ్యక్తంచేస్తున్న రైతులు.**

**పలురోడ్లను మంజూరి చేయించిన సీతక్క**

*తాడ్వాయి(ప్రభాతవార్త(02మార్చి)*



రోడ్డుసౌకర్యం లేక చాలా కాలంగా రైతులు పొలాలకు వెళ్లాలంటె ఇబ్బందులు పడేది. అంతేకాకుండా జాతరకు వచ్చిన వేలాది మంది భక్తులు వి ఐ పీ లు ఈరోడ్డు ద్వారనే గద్దెలకు వస్తారు. రోడ్డులేక పొలాలు,అడవిలో నుంచివచ్చేది. ఈవిషయాన్ని పలుదపాలుగా అధికారులు దృష్టికి తీసుకెల్లారు. మేడారం కు చెందినకాంగ్రేసు మాజీ ఎంపిటీసి బత్తిని రాజు, జిల్లానాయకులు పీరిలవెంకన్న మరికొందరు రోడ్డువిషయాన్ని మంత్రిసీతక్క దృష్టికి తీసుకెల్లారు. ప్రత్యేక చొరవ తీసుకుని మేడారంలోని శివరాం సాగర్ చెరువెనుక నుంచి ఊరిలోని మూలమలుపు దాక సి సి రోడ్డును మంజూరి చేశారు. సంబందిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈక్రమంలో అధికారులు వెల్లిమార్కింగు చేశారు. వారంరోజులుగ రోడ్డుపనులు చేస్తున్నారు.రైతులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. సీతక్కప్రత్యేక చొరవచూపడానికి మాజి ఎంపిటీసి బత్తిని రాజు, వెంకన్నకృషియె కారణమని వాల్ల కృషిని మరవలేమని ఈప్రాంతములోని రైతులు అంటున్నారు. చెరువు వెనుక నుంచి ప్రధానరోడ్డు దాక పొలాలకు వెల్లాలంటె రైతులు మోకాళ్లలోతు బురదలో నుంచి వెల్లేవాళ్లమని రైతులు తెలిపారు. రోడ్డునిర్మాణం తొ ఎంతోమేలు జరుగుతుందని తెలిపారు. అంతెకాకుండా జాతర సమయంలో వి ఐ పిలు భక్తుల రద్దీమూలంగా గద్దెలకు వెల్లాలంటె ఇబ్బందులు పడేది. ఈరోడ్డునిర్మాణంతొ గద్దెలకు సులువుగా వెల్లుతున్నామని అన్నారు.

## ప్రజల కష్టాల్లో కార్యదర్శులు!!

**ప్రతీగ్రామం శుభ్రంగా ఉండాలని పారిశుద్యపనులు, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పనులు, మండల అభివృద్ధి అధికారుల దృష్టికి సమస్యలు. ఏడాదికాలంగా జీతాలు లేక వెతలు.**

*తాడ్వాయి (ప్రభాతవార్త(మార్చి02)*

నిత్యంప్రజల్లో మెదులుతు ప్రజల బాగుకోసం పాటుపడుతున్న పంచాయతీ కార్యదర్శులు అహర్నిశలు పనులు చేపిస్తున్నారు. తాడ్వాయి మండలం పరిదిలో ని గ్రామాలలో ఉదయమె తినో,తినకనో బ్యాగుచేతిలొ పట్టుకుని గ్రామ పంచాయతీలకు చేరు కుంటున్నారు. ఎక్కడ సమస్య ఉన్నా వెంటనె పరిష్కరించడం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడటం ప్రజలు ఆరోగ్యంగా ఉండెందుకు గ్రామాల్లోని రోడ్లలో పారిశుద్య పనులు చేయించడం ప్రజలమన్న నలు పొందుతున్నారు.వీళ్లకుతోడుగా ఎంపీ ఓ చేదోడు, వాద,డుగా నిలబడి పనులకు ఆసరా అవుతున్నారు. పంచాయితీ కార్యదర్శులకు జీతాలు లేకవెతలు పడుతున్నారు. అధికారులు వీళ్లసమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెల్లాలని తాడ్వాయి ఎంపిడీ ఓ కు కార్యదర్శులు వినతిపత్రం సమర్పించారు. మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నారు. చాలీచాలని జీతంతొ పనిచేస్తున్నా,పట్టింపులేనట్లుగా వేతనలు ఇవ్వక తీరని వెతలు పడుతున్నారు. కక్కలేక, మింగలేక కొలువులకు వెల్లుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు బాధ్యతగా పనిచేస్తూ, బరువెక్కిన హృదయాలతొ, ప్రజల సమస్యలను భుజలపై వేసుకుని, కాలేకడుపులతొ ఉరుకులు, పరుగులు చేస్తూ ఉన్నారు. ప్రజలకోసం ప్రభుత్వం చేపట్టే ప్రతీపనిలొ ముందంజలో ఉంటున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మా సమస్యలను పట్టించుకుని, పరిష్కరించాలని కోరుతున్నారు.



# రైతులను మోసం చేసిన ఆర్గనైజర్ల పైన పీడీ యాక్ట్ పెట్టాలి

**ఏఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహమూర్తి.**

**రైతులకు అన్యాయం జరిగితే సహించమంటూ వ్యవసాయ సహాయ సంచాలకులకు వినతిపత్రం..**

**విచారణ పారదర్శకంగా చేయాలని కోరిన ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ..**

**రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేయడం పైన ఆగ్రహం వ్యక్తం చేసిన నాయకులు..**

**ఆర్గనైజర్లకు సంబంధించిన ఎరువుల దుకాణాలను సీజ్ చేయాలని డిమాండ్...**

**నష్టపరిహారం ఇవ్వకపోతే పోరుబాట పడతాం..**





*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*
వ్యవసాయ శాఖ పనితీరు సరిగాలేదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఆరోపించారు. సోమవారం వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ ని నాయకులు కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, పూనెం సాయి వెంకటాపురం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో కలిశారు. నకిలీ మొక్కజొన్న విత్తనాలు సాగుతో నష్టపోయిన రైతుల వ్యవసాయ క్షేత్రాల సందర్శనకు వచ్చిన వ్యవసాయ శాఖ అధికారి అవినాష్ వర్మ కి మొక్కజొన్న కంపెనీల పేరుతో ఆర్గనైజర్లు రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని రైతులను కోట్ల రూపాయలకు ముంచేసారని తెలిపారు. బాండ్ మొక్కజొన్న వ్యవసాయం అని చెప్పి రైతులకు కంపెనీ అగ్రిమెంట్స్ ఏమి ఇవ్వలేదనని అన్నారు. ఎకరానికి మూడు నుండి ఐదు టన్నులు దిగుబడి వస్తుందని నమ్మబలికినట్లు వివరించారు. పంట దిగుబడి రాకపోతే కంపెనీ నుండి నష్టపరిహారం ఇప్పిస్తానని రైతులకు తెలిపినట్టు వ్యవసాయ అధికారికి తెలియజేసారు. గత పదిహేను రోజుల నుండి రైతులు ఆందోళన చేస్తూ ఉంటే కంపెనీ ఆర్గనైజర్లు రైతులకు ఎటువంటి భరోసా ఇవ్వలేదన్నారు. సింజెంట, హైటెక్, మోన్సెంట, సీపీ వంటి విదేశీ విత్తన కంపెనీల ఆర్గనైజర్ల పైన ఇంతవరకు ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ ని నాయకులు నిలదీశారు. ఆర్గనైజర్ల ఎరువుల దుకాణాలను తక్షణమే మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి లక్ష యాభై వేలు, ప్రతి ఎకరానికి ఇరవై ఐదు వేల రూపాయలు కౌలు కంపెనీ నుండి అందేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. రైతులు కంపెనీ మేనేజర్లతో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. విచారణ పారదర్శకంగా జరిపించాలని కోరినారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరుబాట పడతామని హెచ్చరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న రైతుల పైన రాజకీయ పార్టీల వైఖరి ఏమిటని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసే ఆర్గనైజర్లను పార్టీల నుండి బహిష్కరించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు.

# కమలాపురం బిల్ట్ కార్మికుల ఆందోళన

*మంగపేట మార్చ్3, ప్రభాత వార్త.*
కార్మిక సంఘం కార్యాలయంలో కమలాపురం రేయాన్స్ భిల్ట్ కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సిన వేతనాలు, తదితర బెనిఫిట్స్ చెల్లించాలని కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య (న్యూ) ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది. 1979 లో స్థాపించబడిన బిల్ట్ రేయన్స్ పరిశ్రమ సుమారుగా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి జీవనోపాధిని కల్పించింది. కానీ బిల్ట్ యాజమాన్యం 2014లో ఎలాంటి లాకౌట్ ప్రకటించకుండా పరిశ్రమను మూసివేసినది. దీనితో ప్రత్యక్షంగా పనిచేసిన 650 కార్మికులకు కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయి ఈ రోజు చెట్టుకొకరు పుట్టకొకరుగా కార్మికులు చెల్లాచెదరైనారు. యాజమాన్యం పరిశ్రమను మూసివేసినప్పటినుండి కార్మికులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసినారు. చివరకు లేబర్ కోర్టు ను కార్మికులు ఆశ్రయించగా కార్మికులకు రావలసిన వేతనాలు జీతభత్యాలు పిఎఫ్ తదితర బెనిఫిట్స్ చెల్లించాలని లేబర్ కోర్టు తీర్పు ఇచ్చినది. కానీ లేబర్ కోర్టు తీర్పుకు భిన్నంగా కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు రావాల్సిన కోట్ల రూపాయలను రాకుండా చేసి అనేక అక్రమాలకు అవినీతికి పాల్పడినారు. ఎన్నికల ముందు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేము అధికారంలోకి వచ్చాక బిల్ట్ పరిశ్రమను తెరిపిస్తామని కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఇచ్చిన హామీని మర్చిపోయి యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్టలు కొడుతున్నారు. ఇదే అదనుగా భావించిన యాజమాన్యం తమ పరిశ్రమ భూములు మొత్తాన్ని ఇతర కంపెనీకి అమ్మేసుకుని చేతులు దులుపుకుంది. కార్మికులకు ఒకవైపు కార్మిక సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై ద్రోహం చేశారు. మరోవైపు పాలకులు యాజమాన్యాలతో కలిసి కార్మికుల ఉపాధిని దెబ్బతీశారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం రాజకీయాలకతీతంగా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా మాత్రమే తమకు రావలసిన హక్కులను బెనిఫిట్స్ను పొందాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అలాగే రేయన్స్ బిల్ట్ పరిశ్రమ ఆస్తులను కొనుగోలు చేస్తున్న నూతన యాజమాన్యాలు కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఎలాంటి పనులు చేపట్టకూడదని హెచ్చరించారు. కార్మిక వర్గం కూడా తమకు రావలసిన బెనిఫిట్స్ వచ్చేవరకు ఎలాంటి పోరాటాల కైనా సిద్ధం కావాలని కార్మికులను కోరినారు. 1) 1972 గ్రాటివిటీ చెల్లింపు చట్టం ప్రకారం 2014 నాటికి నమోదయి ఉన్న కార్మికులందరికీ గ్రాటివిటీ చెల్లింపులు జరపాలి, 2) బిల్ట్ మూత అక్రమం, చట్టవిరుద్ధం కనుక ఎన్సీఎల్టీ తీర్పు ప్రకారం బిల్ట్ కంపెనీ నుండి 70 కోట్ల రూపాయలకు పైగా కార్మికులకు చెల్లించాలి, 3) కంపెనీ ఆస్తులు రఘునాథపల్లి దగ్గర ఉన్న భూమి తో సహా అన్నింటిని కార్మికుల జీతభత్యాలు పరిహారాలను చెల్లించటానికి గాను బహిరంగ అమ్మకాలకు పెట్టాలి, 4) హైకోర్టులో కార్మికులు వేసిన పిటిషన్ ఉపసంహరణ మోసపూరితమైనది. అక్రమమైనది కనుక చట్టవిరుద్ధమైనది. చెల్లదు గాక చెల్లదు కార్మిక శాఖ పిటిషన్ను రివైవ్ చేయాలి, 5) కార్మికులతో సంబంధం లేకుండా చట్టవిరుద్ధంగా 12 మంది కార్మిక సంఘ జేఏసీ నాయకులు ఎవరెవరితోనో కుదుర్చుకున్న లావాదేవీలను బయటపెట్టాలి, 6) తనకు సంబంధం లేని తన పరిధిలో లేని (మహబూబాబాద్ ఏసిఎల్ పరిధిలోని) బిల్ట్ కార్మికుల డిమాండ్లపై అక్రమ, అనామత్తు ఒప్పందం కుదిర్చిన జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సునీతను ఉద్యోగం నుండి తొలగించి క్రిమినల్ చట్ట ప్రకారం విచారణ జరిపించాలి, ఈ కార్యక్రమంలో, తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా నాయకులు పల్లె బోయిన స్వామి, బానోతు నరసింహ, నాంపల్లి స్వామి, బైకని కుమార్, వనక్క తదితరులు పాల్గొన్నారు.




# యాసంగి పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

*ప్రభాతవార్త ములుగు*



రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు. రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి. ములుగు జిల్లా ప్రభాత వార్త, సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో క్రమం తప్పకుండా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి ద్వితీయ వర్ధంతి

*ములుగు, మార్చి 3, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని దివంగత ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి గారి రెండవ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య గారు విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా సూర్య గారు మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో రాష్ట్రం అంతట బి.ఆర్.ఎస్.పార్టీ గాలి వీచిన ములుగు గడ్డ మీద కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసిన గొప్ప నాయకుడు కుమారస్వామి గారు అని అన్నారు. ములుగు నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్తకు అందుబాటులో ఉంటూ చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరి మనసులో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహా నాయకుడు కుమారస్వామి గారని అన్నారు. ఇప్పటికీ కుమారస్వామి గారి లేని లోటు కాంగ్రెస్ పార్టీలో ఉందని, కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా నిలబడి సీతక్క గారిని ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి గత రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ బారిన పడి మృత్యువాత పడ్డారని, వారి రెండవ వర్ధంతి సందర్భంగా వారి ఆశయాలను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా ఎస్.సి. అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు, జిల్లా అధికార ప్రతినిధి మరియు మాజీ సర్పంచ్ ఎండి.అహ్మద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్

### డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ ,మార్చ్ 03, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగి న ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదన కలెక్టర్ జి సంధ్యారాణి, గార్లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజ లసమస్యల పైన వచ్చి నఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించుట కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 88 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఇందులో ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 23 దరఖాస్తులు కలెక్టరేట్ సూపరింటెంట్ 15, జిల్లా వ్యవసాయ శాఖ 11, జిడబ్ల్యుఎంసి 2, డిసి ఎస్ఓ 5 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై నదరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని, లేనిచో ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో తగిన కారణాలు దరఖాస్తుదారునికి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. లేని ఎడల వచ్చిన దరఖాస్తులే మళ్లీ మళ్లీ వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా అధికారులు గ్రీవెన్స్ పోర్టల్ లో ఉన్న వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించవలసిందిగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసిఓ నీరజ, డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్కార వికాస శిక్షణ

**మార్చి 3, ప్రభాతవార్త సుబేదారి :**



సోమవారం హనుమకొండ జిల్లాకలెక్టర్ కార్యాలయంలో... 45 పాఠశాలల్లో నిర్వహించిన "సంస్కార వికాస శిక్షణ" హనుమకొండ జిల్లాకలెక్టర్ ప్రావిణ్య, సూచనలతో జిల్లావిద్యాశాఖాధికారి వాసంతి గారు ఇచ్చిన 40 పాఠశాలల్లో నవంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2005 వరకు 40పాఠశాలలకు అదనంగా 5 మొత్తం 45 పాఠశాలల్లో "సంస్కార వికాస శిక్షణ" కార్యజరమాలు నిర్వహించడం జరిగింది. 45 పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమ వివరాలను ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగ్స్ తోసహా సమర్పించడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ గోపాలపురం, హనుమకొండ ఉభయ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ప్రధానంగా విలువలతో కూడిన విద్య, జీవన నైపుణ్యాలు, కౌమార విద్యపై దృష్టిసారించడం జరిగింది. విద్యార్థుల్లో పొడసూపుతున్న చట్టవతిరేక, అసాంఘికమైన చెడు మార్గాల వైపు పోకుండా నిరంతరం ఒక లక్ష్యాత్మకంగా చదువుపై దృష్టి పెట్టి ఉన్నతమైన ఆలోచనలు చేస్తూ , ఉన్నతస్థితికి ఎదగడమే కర్తవ్యంగా చదవాలని 45 పాఠశాలల్లో దాదాపు 15వేల మందికి పైగా విద్యార్థులకు మోటివేషన్ చేయడం జరిగింది. సోమవారం కలెక్టర్, డి.ఈ.ఓ. గార్లతో ఈ నాలుగునెలల కార్యక్రమాల నిర్వహణ తీరు గురించి తెలపడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒక అమూల్యమైన సందేశాన్ని సీనియర్ సిటిజన్స్ తీసుకెళ్లడం అభినందనీయమని అన్నారు. డి.ఈ.ఓ గారు మాట్లాడుతూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకారి అని అన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల స్పందన ఎంతో బాగుందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ కార్యక్రమ నిర్వాహకులు, తేరాల యుగందగర్, మోటివేషనల్ స్పీకర్ కజాంపురం, మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్ష్మినారాయణలను శాలువాలతో సన్మానించాడం జరిగింది.

# విలువలతో కూడిన విద్యను అందించాలి

### వెంకటాపూర్ తహసీల్దార్

### గిరిబాబు

### పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్

### అందించిన ప్రియనేస్తం ట్రస్ట్

### ఫౌండర్ పింగిలి నాగరాజు



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**

ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలకు నేస్తం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగిలి నాగరాజు రూ.25 వేలు విలువ చేసే ఆల్ ఇన్ వన్ డిజిటల్ ప్రొజెక్టర్ ను సోమవారం భోజన విరామ సమయంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజల కోసం నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. లక్ష్మీదేవిపేటలోని పాఠశాలకు డిజిటల్ బోధన కోసం ఉపాధ్యాయులు కోరగానే ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు ప్రొజెక్టర్ ను అందించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లాలో నిరుపేద విద్యార్థుల అభ్యున్నతి కోసం నాగరాజు చేస్తున్న సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చే వారిని వారికి విలువలతో కూడిన విద్యను అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇందుకుగాను ప్రతి పాఠశాలలో ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి అందులో వివరాలను నమోదు చేయాలని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో వెంకటాపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్నం భోజనం వండి పెట్టె మహిళలకు డ్రెస్ కోడ్ ఏర్పాటు చేస్తానని ఇందుకుగాను స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ప్రియనేస్తం ట్రస్ట్ ఫౌండర్ పింగిలి నాగరాజు మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపేట పాఠశాల దినదినం అభివృద్ధి చెందుతుందని విద్యార్థుల నమోదుకు ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన సూచించారు. తన వంతుగా విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్న అవసరం తీర్చేందుకు తాను ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తమ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు శాతం పెంచడంలో కృషి చేస్తున్నారని, అందుకు నిదర్శనమే ఎంపీపీఎస్ లక్ష్మీదేవిపేట పాఠశాల అని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తున్నామని ప్రతిరోజు సాయంకాలం వ్యాయామ విద్యను సైతం ప్రోత్సహిస్తూ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నామని ఆయన తెలిపారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులు పాఠశాలకు రానిచో వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను రెగ్యులర్గా పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయులు ఎండి సర్వర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజేందర్, మాదిగ కార్యకర్త అలుగోటి శ్రీకాంత్, సీనియర్ ఉపాధ్యాయులు సతేంద్రం, సాంబయ్య, అంగన్వాడీ టీచర్ మద్దెల సంధ్య, ఆయా స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

### మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### పరకాల సీఐ క్రాంతికుమార్

**పరకాల మార్చి 3( ప్రభాత వార్త )**

జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు రాజీ మార్గంలో ఉచితంగా కేసులను పరిష్కరించుకోవాలని పరకాల సీఐ క్రాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ నెల 8న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడ దగిన కేసులలో పరకాల కోర్టు లో క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, రోడ్డు ప్రమాధాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సీఐ సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయస్థానం ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బహిష్కృతులైన వ్యక్తులు ఎంసిపిఐ వ్యవస్థాపకులు కామ్రేడ్ ఓంకార్ బిఎన్ రెడ్డి పేర్లను వాడితే చర్యలు తప్పవు

### ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో

### సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి

### ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేసిన

### పార్టీ ప్రతినిధి బృందం



**మార్చ్ 3, ప్రభాతవార్త బాలసముద్రం :**

అమరజీవి అసెంబ్లీ టైగర్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తాడిత పీడిత ప్రజల పక్షపాతి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ నుండి బహిష్కృతులైన వ్యక్తులు తమ బ్రతుకు దెరువు కోసం కామ్రేడ్ ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి పేర్లను వాడుతూ ఎంసిపిఐ పార్టీ పేరుతో చరిత్రను వక్రీకరించి అప్రతిష్ట పాలు చేయాలని చూస్తే ఊరుకోబోమని చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) ఉమ్మడి జిల్లా ప్రతినిధి బృందం ఎంసిపిఐ పేరుతో ఓంకార్ బి ఎన్ రెడ్డిల చరిత్రను వాడుకుంటూ అప్రతిష్ట పాలు చేస్తున్న మోర్తాల చందర్ రావు సింగతి సాంబయ్య లింగంపల్లి శ్రీనివాసరెడ్డి మర్రెడ్డి వెంకట్ రెడ్డి పానుగంటి నర్సయ్య మరికొంతమందిపై స్థానిక మిల్స్ కాలనీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ) వెంకటరత్నం గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 1984 సంవత్సరంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారు స్థాపించిన ఎంసిపి కాలక్రమంలో ఎంసిపిఐ తదనంతరం ఎంసిపిఐ(యు) గా మార్పుచేంది ఎన్నికల నిబంధనవలి అనుసరించి రిజిస్ట్రేషన్ చేసుకొని అప్పటినుంచి ఇప్పటివరకు వర్గ సామాజిక సమస్యలపై ఉద్యమిస్తూ చట్టసభలో పోటీ చేస్తూ పార్టీ కార్యక్రమాన్ని అమలు చేస్తూ అమర జీవులు కామ్రేడ్ ఓంకార్ భీమిరెడ్డి నరసింహారెడ్డి చూపిన బాటలో అమరవీరుల త్యాగాల పునాదులపై దేశవ్యాప్తంగా పురోగమిస్తున్నదని ఈ క్రమంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఆర్థిక అరాచకత్వానికి పాల్పడినందున మోర్తాల చంద్రరావు, సింగతి సాంబయ్య, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మర్రెడ్డి వెంకటరెడ్డి, పానుగంటి నరసయ్య, మరియు మరికొంతమంది వివిధ సందర్భాల్లో పార్టీ నుంచి బహిష్కరించడం జరిగిందని, అలాంటివారు ఈ మధ్యకాలంలో వరంగల్ పట్టణంలో పార్టీ పేరును మరియు వ్యవస్థాపకులు కామ్రేడ్ ఓంకార్ కామ్రేడ్ బి.యన్.రెడ్డి పేర్లను వాడుకుంటూ వారి స్వార్థపూరిత ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఇలాంటి చర్యలు చట్టరీత్య వ్యతిరేకమని ఇలాంటి పద్ధతులను తక్షణమే మానుకొని ఓంకార్ బి ఎన్ రెడ్డిల పేర్లను వారు స్థాపించిన పార్టీని వాడటం ఉపసంహరించుకోవాలని లేకపోతే తగిన పద్ధతులలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్ గద్దం నాగార్జున మాస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

## రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోనిలో ఆ జిల్లా కమిటీ చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నా యని, పాలకులు ఏ ఒక్క



సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపు నిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిం చాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కొలుపుల వివేకానంద, బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్ష,కార్యదర్శుల టీవీ రాజు,గోపాల్, నాయకులు ఐలయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# 56వ డివిజన్ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా శనిగారపు అనిత

## నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యేలు

## కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త



వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా శనిగారపు అనిత నియమిస్తూ సోమవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమిస్తూ తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు లకు శనిగారపు అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మహిళల అభ్యున్నతకు నిరంతరం పాటుపడతానని అనిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు

## మెడికల్ క్యాంపు ప్రారంభించనున్న

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ ఆమోదంతో వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో మహిళ ఉద్యోగులకు హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్ లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళ వారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించనున్నందున వరంగల్ మరియు హనుమకొండ జిల్లాలకు చెందిన మహిళా అధికారులు ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని వారి హెల్త్ చెకప్ చేయించుకోవాల్సిందిగా గెజిటెడ్ అధికారుల మహిళా విభాగం అధ్యక్షులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ జిల్లా కోపరేటివ్ అధికారిని నీరజ సూచించారు. మహిళా దినోత్సవ వేడుకలను మార్చి 5 కి బదులు మార్చి 7 శుక్రవారం జరుపుకొనుటకు మార్పు చేయడమైందని ఇట్టి విషయాన్ని రెండు జిల్లాల మహిళ అధికారులు ఉద్యోగులు గమనించవలసిందిగా ఆ ప్రకటనలో పేర్కొనడమైనది.

# డి జె సౌండ్స్ పెడితే జైలుకే!

## వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



ఇక నుండి వివాహ మరియు ఇతర వేడుకలలో డి జె సౌండ్స్ పెడితే వారు జైలుకు పోక తప్పదని వరంగల్ ఏ సిపి నందిరా నాయక్ హెచ్చరించారు. నగరంలో ఇకనుండి ఇలాంటి సందర్భంలో అయినా డీజే సౌండ్ వాడితో వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు డీజేలను సీజ్ చేస్తామని చెప్పారు. రాబోయే ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి మరియు ఇతర పోటీ పరీక్షలు ఉన్నందున వివాహ ఊరేగింపులలో మరియు ఇతర వేడుకలలో డి జె సౌండ్స్ పెట్టి విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించే డి జె సౌండ్స్ ను నడిపే ఆపరేటర్లపై, యజమానులపై మరియు వేడుకల కోసం డి జె సౌండ్స్ ని మాట్లాడుకునే వారిపై కుడా కేసులు నమోదు చేసి, డి జె లని సీజ్ చేసి, వారిని జైలుకి పంపిస్తామని హెచ్చరించారు.కావున డి జె సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకొని ఎటువంటి వేడుకలకు సౌండ్స్ పెట్టకుండా విద్యార్థులకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకి ఇబ్బంది కలిగించవద్దని వరంగల్ డివిజన్ పోలీస్ వారు హెచ్చరించారు.

# నేడు నీటి సరఫరాలో అంతరాయం

## 2100 డయా పైప్‌లైన్ లీకేజీకు

## కొనసాగుతున్న మరమత్తు పనులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ధర్మసాగర్ నుండి వడ్డేపల్లి, కేయూసీ, దేశాయిపేట ఫిల్టర్ బెడ్ లకు నీరు చేరే 2100 డయా ఎంఎస్ రా వాటర్ పైప్‌లైన్ కు లీకేజీ ఏర్పడిన నేపథ్యం లో మరమత్తు పనులు కొనసాగుతున్నందున నేడు (మంగళ వారం) నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని కావున మూడు ఫిల్టర్ బెడ్ పరిధి లోగల ప్రజలు గమనించి సహకరించాలని బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ లీకేజీ ఏర్పడిన ప్రాంతం లో బట్టర్ ఫ్లై వాల్వ్ కు వెల్డింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని అవి పూర్తి అయితే యధావిధిగా నీటి సరఫరా జరుగుతుందని అనివార్య కారణాల వల్ల అవాంతరాలు ఏర్పడితే నేడు (మంగళ వారం) నీటి సరఫరా లో జాప్యం జరుగుతుందని కావున ప్రజలు గమనించి సహకరించాలని ఎస్ ఈ కోరారు.

# మిస్టరీ హత్య కేసును చేధించిన పోలీస్ అధికారులకు నగదు పురస్కారం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గత రెండు సంవత్సరాలు మిస్టరీగా మిగిలిపోయిన కేసును చేధించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచన పరకాల ఏసిపి సతీష్‌బాబుతో పాటు శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్‌లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందిస్తూ నగదు పురస్కారాలను అందజేశారు. వివరాల్లోకి వెళితే రెండు సంవత్సరాల క్రితం పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో జరిగిన ఓ వృద్ధురాలి హత్యకేసులో నిందితులు పట్టుకొవడంలో ఎలాంటి క్లూస్ పరకాల పోలీసులకు లభించకపోవడంతో పాటు పరకాల పోలీస్ స్టేషన్ పలువురు ఇన్స్‌స్పెక్టర్లు పలుమార్లు బదిలీ కావడంతో ఈ కేసు ఓ మిస్టరీగా నిలిచిపోవడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ కేసు దర్యాప్తును శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రంజిత్ అప్పంగించడం జరిగింది. దీనితో పరకాల ఏసిపి పర్యవేక్షణలో ఈ హత్య కేసు దర్యాప్తు చేపట్టిన రంజిత్ కొద్ది రోజుల్లోనే హత్యకు గురైంది శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామస్తురాలిగా గుర్తించడంతో పాటు బంగారు అభరణాల కోసం అదే గ్రామానికి చెందిన ఇంటి రాజిరెడ్డి హత్య గురైన వృద్ధురాలిని తీసుకవెళ్ళి ధర్మారం గ్రామ శివారులో దారుణంగా హత్య చేసినట్లుగా సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ దర్యాప్తులో బయటపటడంతో వృద్ధురాలని హత్య చేసిన రాజిరెడ్డిని గత నెలలో పరకాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్ తరలించారు. ఎంతో కాలంగా పెండిరగ్‌లో వుంది పోలీసులకు ఓ సవాలుగా నిలిచిన ఈహత్యకేసును ఛేదించడంలో ప్రతిభ కబరిచిన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ నగదు పురస్కారాలను అందజేసారు. డిసిపి రవీందర్ పాల్గొన్నారు.

# వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలి

## డాక్టర్ చీర్ల శ్రీకాంత్

## గొత్తికోయ గూడెంలో వైద్య శిబిరం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

అడవి ప్రాంతంలో నివసిస్తున్న గొత్తి కోయలు వేసవికాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చీర్ల శ్రీకాంత్ అన్నారు. మండలం కేంద్రం శివారు అడవి ప్రాంతంలో ఎనిమిది కిలోమీటర్లు దూరంలో నివసిస్తున్న గొత్తి కోయ గూడెంలో సోమవారం స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చీర్ల శ్రీకాంత్ వైద్య సిబ్బందితో కలిసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గూడెంలో నివాసం ఉంటున్న వారందరిని పరీక్షించి అవసరమైన 45 మందికి రక్త పరీక్షలు చేసి మందులను అందజేశారు. గర్భిణీలు, చిన్న పిల్లలకు అవసరమైన టీకాలను వేశారు. గూడెంలో దోమలు నిల్వ ఉండకుండా దోమల మందులు పిచికారి చేయించారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అడవి ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుందని వాటి ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. వేసవిలో డయేరియా ఎక్కువగా ఉంటుందని దానిని నివారించేందుకు కాచి వడపోసిన నీటిని తాగాలని సూచించారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ఆరోగ్య కార్యకర్తను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వైద్య సహాయం పొందాలన్నారు. అనంతరం వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ సూపర్వైజర్ రజిని, లింక్ వర్కర్ స్వప్న హెచ్ఐవి ఎయిడ్స్ పై గొత్తి కోయలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నవీన్, సిహెచ్ఓ దుర్గారావు, ఏఎన్ఎం లు అనురాధ స్వప్న, ఆశా కార్యకర్తలు సరోజన, మాధవి, సౌజన్య, ఇందిర, కవిత, సంపూర్ణ, శోభ, పాల్గొన్నారు.



# టిప్పుసుల్తాన్ వారసుడినని కోట్లరూపాయలకు టోకరా..!

**- నమ్మించి మోసంచేసిన కెకె హాస్పటల్ వైద్యుడు**

**- ట్రస్టు చైర్మన్ అని, ఉద్యోగాలు ఇప్పిస్తానని ఘరానమోసం**

**- పోలీసుల అరెస్టుతో వెలుగుచూసిన వైనం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తాను టిప్పుసుల్తాన్ వారసుడనని, ట్రస్టు చైర్మన్ అని చెప్పడం, ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న కెకె హాస్పటల్ వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ (42)పై బాధితుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వసీం అక్తర్ చేసిన ఫిర్యాదుమేరకు పోలీసులు సోమవారం అరెస్ట్‌చేసినట్లు సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు. సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు... తమిళనాడులోని తేని జిల్లా కుంభం స్వస్థలమైన జనగామలోని కెకె హాస్పటల్ వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ రష్యాలో 2010లో ఎంబీబీఎస్ పూర్తిచేసి అనంతరం సంగారెడ్డి జిల్లాలో ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీలో సీఎంఓగా పనిచేశారని, ఆతరువాత కరీంనగర్‌లో దేవిశెట్టి ఆస్పత్రిలో, హుస్నాబాద్‌లో రాజా హాస్పటల్‌లోపని చేశారని అనంతరం జనగామ పట్టణంలోని హన్మకొండ రోడ్‌లో 2020సంవత్సరంలో తన భార్య పేరుమీద కె.కె.హాస్పటల్ (కరీమా ఖాతూన్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో తన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లే వారిని తాను టిప్పుసుల్తాన్ వారసుడినని, మెమోరియల్ ట్రస్టు చైర్మన్ అని పరిచయం చేసుకొనేవాడని, తనకు రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించేవాడని, ఈ క్రమంలోనే జనగామకు చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎండి.వసీం అక్తర్‌కు తన వివరాలు చెప్పి టిప్పుసుల్తాన్ మెమోరియల్ ట్రస్టుకు కర్నాటక ప్రభుత్వం నుంచి 700కోట్ల రూపాయలు వస్తున్నాయని అతని వద్ద ఉన్న డీడీని చూపించాడని, ఈ డబ్బులకు సంబంధించి జీఎస్‌టీ టాక్స్ కడితే 700కోట్ల రూపాయలు వసానతయని చెప్పి ఆ డబ్బులతో జనగామలో మెడికల్ కళాశాల కడుతానని, దానికి సంబంధించిన బిల్డింగ్‌కు ఎలక్ట్రికల్ కాంట్రాక్టు మీకే ఇప్పిస్తానని నమ్మించి వసీం అక్తర్ వద్ద నుంచి రూ.1.17కోట్లు నెలరోజుల్లో తిరిగి ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. అదేవిధంగా 2021లో తనకు రాజకీయ పలుకుబడి ఉందని ఇఎస్ఐ హాస్పటల్ హైదరాబాద్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఉద్యోగాల పేరిట మేకల ఆనంద్‌కుమార్ వద్దనుంచి రూ.3.75లక్షలు, గాదెపాక రాజ్‌కుమార్‌నుంచి రూ.5.50లక్షలు, పిపిరే సిద్దార్థ నుంచి రూ.5.50లక్షలు మొత్తం రూ.14.75లక్షలు మోసం చేశారని, అలాగే 2023సంవత్సరంలో జనగామ పట్టణానికి చెందిన మారబోయిన పాండు అనే వ్యక్తికి తన ఆస్పత్రిలోఉన్న ఎక్స్‌రే మిషన్, పది బెడ్స్, కంప్యూటర్, ఇతర మెడికల్‌కు సంబంధించి పరికరాలు ఇస్తానని నమ్మించి రూ.5లక్షలు తీసుకొని ఇవ్వలేదన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ఎస్‌వీఎన్ చారి (ఆచార్య) ఆడిటర్ వద్దనుంచి రూ.1.70కోట్లు తీసుకున్నాడని, హైదరాబాద్‌కు చెందిన ఎ.రాజు అనే వ్యక్తి వద్దనుంచి రూ.50లక్షలు తీసుకున్నట్లు, 2014లో కరీంనగర్‌కు చెందిన సిహెచ్ అనిల్ వద్దనుంచి రూ.2కోట్లు తీసుకున్నాడని నిందితుడు విచారణలో వెల్లడించారన్నారు. కాగా, డబ్బులు ఇచ్చిన వారు అడిగినప్పుడు తనకు తానుగా మేసేజ్ సృష్టించుకొని తాను ఒక ఫోన్‌నుంచి తన ఫోన్‌కు తన అకౌంట్స్‌లో డబ్బులు పడినట్లుగా అడిగినవారికి చూపించి నమ్మించేవాడని తెలిపారు. తన బ్యాంక్ చెక్‌లను బ్యాంక్‌లో డిపాజిట్ చేసి డబ్బులు పడుతున్నాయని ఒక రిసిప్ట్ చూపిస్తూ అందరిని నమ్మించి మొత్తం రూ.5కోట్ల 56లక్షల 75వేల రూపాయలు మోసం చేసిన కెకె ఆస్పత్రి వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ ఎనిమిదినెలల క్రితం పారిపోయాడన్నారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. కాగా, నమ్మదగిన సమాచారం మేరకు కెకె ఆస్పత్రి వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ ఆస్పత్రికి వచ్చాడన్న విషయం తెలుసుకొని డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు ఏసీపీ చేతన్ నితిన్ పండరి పర్యవేక్షణలో సీఐ పి.దామోదర్‌రెడ్డి ఎస్ఐ భరత్ తోపాటు సిబ్బందితో కలిసి నిందితుడిని పట్టుకుని విచారించగా చేసిన నేరాలు ఒప్పుకున్నట్లు తెలియచేయగా పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఘరానా మోసానికి పాల్పడి కోట్లరూపాయలు నమ్మించి మోసం చేసిన నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్లు జి.రమేష్, బి.కరుణాకర్, పులి అరవింద్‌లను వరంగల్ సీపీ అభినందించినట్లు తెలిపారు.

## నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

**- పరీక్ష నిర్వహణకు కేంద్రాలను గుర్తించండి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మే 4న జరిగే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 కి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. నీట్ 2025 నిర్వహణ కోసం పరీక్షకేంద్రాల ఎంపికపైన, అలాగే అందులో ఉండాలిసిన సౌకర్యాల గురించి సోమవారం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న జరిగే నీట్ పరీక్షకోసం జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ముందుగా కనీసం 20 గదులు ఉండే ప్రభుత్వ పాఠశాలలను గాని, కళాశాలలను గాని ఎంపిక చేయాలని డిఈఓ రమేష్‌కు సూచించారు. మొత్తం 4కేంద్రాలు అవసరమని, విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్, తాగునీరు, సీసీటీవీలు, వికలాంగ అభ్యర్థులు వచ్చేందుకు ఇబ్బంది లేనటువంటి సరైన సదుపాయాలుగల 4కేంద్రాలను గుర్తించి క్షేత్ర స్థాయిలో కూడా పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏ.ఓ మన్సుర్, డిఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్ మార్పులపై డీఈఓకు వినతి

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*

ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్ మార్పులపై డీఈఓ అదనపు అధికారికి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్ మాట్లాడుతూ పదవ తరగతి ప్రీఫైనల్ పరీక్ష వేళల మార్పులను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఓవైపు ఎండలు బగ్గుమంటుంటే విద్యార్థుల తల్లిదండ్రులు ఒంటిపూట బడులు ప్రారంభిస్తే బాగుండునని అంటుంటే రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు మండుటెండలో మిట్ట మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో పరీక్షలు నిర్వహించడం ఎంతవరకు సరైన నిర్ణయం అన్నారు. వెంటనే రాష్ట్ర విద్యాశాఖ దీనిపై చర్చించి పరీక్షల షెడ్యూల్ టైమింగ్స్ మార్చాలని అన్నారు. లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన రాబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, ఉమర్, సాయి, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.



## సాగునీరు అందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ రూరల్, మార్చి3 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు పంటలు ఎండిపోలేదని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన గుత్తి రాములు-మల్లమ్మ దంపతులకు చెందిన 10ఎకరాలు, గానుగు పహాడు గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ కు చెందిన 5ఎకరాలు ఎండిపోయిన వరి పొలాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఒక్కగంట కరెంట్ పోలేదని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ వందరోజుల పాలనలోనే రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంకు పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్ల అందించ లేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## గురుకుల విద్యాలయం సందర్శించిన డీసీపీ

*పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త :*

వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో



స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి ఎగ్జామ్ సెంటర్‌ను సందర్శించారు. ప్రిన్సిపాల్ తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలు అన్ని తీసుకోవాలని సూచనలు చేశారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## రామిని హరీష్ జన్మదినం సందర్భంగా అన్నదానం

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*

సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే రామిని హరీష్ జన్మదినం సందర్భంగా అతడి స్నేహితుడు మల్లిగారి రాజు అంబేద్కర్‌సేవాసమితి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు కరోనా కష్ట కాలంలో అంబులెన్స్ సర్వీస్‌లు, రక్తదానం, అన్నదానం, డెడ్ బాడీ ఫ్రీజర్‌బాక్స్ సేవలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారని, రామిని హరీష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సేవా కార్యక్రమంలో మాడిశెట్టి సంతోష్, గుగులోత్ కనకరాజు, తేజావత్ గణేష్, ధర్మపురి శ్రీనివాస్, జి.కిషన్, ఎండి మాజీద్, ఎండి.సలీం, అంజద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# టిప్పుసుల్తాన్ వారసుడినని కోట్లరూపాయలకు టోకరా..!

**- నమ్మించి మోసంచేసిన కెకె హాస్పటల్ వైద్యుడు**

**- ట్రస్టు చైర్మన్ అని, ఉద్యోగాలు ఇప్పిస్తానని ఘరానమోసం**

**- పోలీసుల అరెస్టుతో వెలుగుచూసిన వైనం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తాను టిప్పుసుల్తాన్ వారసుడనని, ట్రస్టు చైర్మన్ అని చెప్పడం, ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న కెకె హాస్పటల్ వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ (42)పై బాధితుడు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ వసీం అక్తర్ చేసిన ఫిర్యాదుమేరకు పోలీసులు సోమవారం అరెస్ట్‌చేసినట్లు సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపారు. సీఐ పి.దామోదర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు... తమిళనాడులోని తేని జిల్లా కుంభం స్వస్థలమైన జనగామలోని కెకె హాస్పటల్ వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ రష్యాలో 2010లో ఎంబీబీఎస్ పూర్తిచేసి అనంతరం సంగారెడ్డి జిల్లాలో ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీలో సీఎంఓగా పనిచేశారని, ఆతరువాత కరీంనగర్‌లో దేవిశెట్టి ఆస్పత్రిలో, హుస్నాబాద్‌లో రాజా హాస్పటల్‌లోపని చేశారని అనంతరం జనగామ పట్టణంలోని హన్మకొండ రోడ్‌లో 2020సంవత్సరంలో తన భార్య పేరుమీద కె.కె.హాస్పటల్ (కరీమా ఖాతూన్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో తన ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లే వారిని తాను టిప్పుసుల్తాన్ వారసుడినని, మెమోరియల్ ట్రస్టు చైర్మన్ అని పరిచయం చేసుకొనేవాడని, తనకు రాజకీయ నాయకులతో పరిచయాలు ఉన్నాయని నమ్మించేవాడని, ఈ క్రమంలోనే జనగామకు చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎండి.వసీం అక్తర్‌కు తన వివరాలు చెప్పి టిప్పుసుల్తాన్ మెమోరియల్ ట్రస్టుకు కర్నాటక ప్రభుత్వం నుంచి 700కోట్ల రూపాయలు వస్తున్నాయని అతని వద్ద ఉన్న డీడీని చూపించాడని, ఈ డబ్బులకు సంబంధించి జీఎస్‌టీ టాక్స్ కడితే 700కోట్ల రూపాయలు వసానతయని చెప్పి ఆ డబ్బులతో జనగామలో మెడికల్ కళాశాల కడుతానని, దానికి సంబంధించిన బిల్డింగ్‌కు ఎలక్ట్రికల్ కాంట్రాక్టు మీకే ఇప్పిస్తానని నమ్మించి వసీం అక్తర్ వద్ద నుంచి రూ.1.17కోట్లు నెలరోజుల్లో తిరిగి ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. అదేవిధంగా 2021లో తనకు రాజకీయ పలుకుబడి ఉందని ఇఎస్ఐ హాస్పటల్ హైదరాబాద్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఉద్యోగాల పేరిట మేకల ఆనంద్‌కుమార్ వద్దనుంచి రూ.3.75లక్షలు, గాదెపాక రాజ్‌కుమార్‌నుంచి రూ.5.50లక్షలు, పిపిరే సిద్దార్థ నుంచి రూ.5.50లక్షలు మొత్తం రూ.14.75లక్షలు మోసం చేశారని, అలాగే 2023సంవత్సరంలో జనగామ పట్టణానికి చెందిన మారబోయిన పాండు అనే వ్యక్తికి తన ఆస్పత్రిలోఉన్న ఎక్స్‌రే మిషన్, పది బెడ్స్, కంప్యూటర్, ఇతర మెడికల్‌కు సంబంధించి పరికరాలు ఇస్తానని నమ్మించి రూ.5లక్షలు తీసుకొని ఇవ్వలేదన్నారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ఎస్‌వీఎన్ చారి (ఆచార్య) ఆడిటర్ వద్దనుంచి రూ.1.70కోట్లు తీసుకున్నాడని, హైదరాబాద్‌కు చెందిన ఎ.రాజు అనే వ్యక్తి వద్దనుంచి రూ.50లక్షలు తీసుకున్నట్లు, 2014లో కరీంనగర్‌కు చెందిన సిహెచ్ అనిల్ వద్దనుంచి రూ.2కోట్లు తీసుకున్నాడని నిందితుడు విచారణలో వెల్లడించారన్నారు. కాగా, డబ్బులు ఇచ్చిన వారు అడిగినప్పుడు తనకు తానుగా మేసేజ్ సృష్టించుకొని తాను ఒక ఫోన్‌నుంచి తన ఫోన్‌కు తన అకౌంట్స్‌లో డబ్బులు పడినట్లుగా అడిగినవారికి చూపించి నమ్మించేవాడని తెలిపారు. తన బ్యాంక్ చెక్‌లను బ్యాంక్‌లో డిపాజిట్ చేసి డబ్బులు పడుతున్నాయని ఒక రిసిప్ట్ చూపిస్తూ అందరిని నమ్మించి మొత్తం రూ.5కోట్ల 56లక్షల 75వేల రూపాయలు మోసం చేసిన కెకె ఆస్పత్రి వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ ఎనిమిదినెలల క్రితం పారిపోయాడన్నారు. ఈవిషయమై జనగామ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. కాగా, నమ్మదగిన సమాచారం మేరకు కెకె ఆస్పత్రి వైద్యుడు అబ్దుల్ రహీమ్ సుల్తాన్ రాజ ఆస్పత్రికి వచ్చాడన్న విషయం తెలుసుకొని డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు ఏసీపీ చేతన్ నితిన్ పండరి పర్యవేక్షణలో సీఐ పి.దామోదర్‌రెడ్డి ఎస్ఐ భరత్ తోపాటు సిబ్బందితో కలిసి నిందితుడిని పట్టుకుని విచారించగా చేసిన నేరాలు ఒప్పుకున్నట్లు తెలియచేయగా పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఘరానా మోసానికి పాల్పడి కోట్లరూపాయలు నమ్మించి మోసం చేసిన నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్లు జి.రమేష్, బి.కరుణాకర్, పులి అరవింద్‌లను వరంగల్ సీపీ అభినందించినట్లు తెలిపారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## గురుకుల విద్యాలయం సందర్శించిన డీసీపీ

*పాలకుర్తి, మార్చి3 ప్రభాతవార్త :*

వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సోమవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో



స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పాలకుర్తి ఎగ్జామ్ సెంటర్‌ను సందర్శించారు. ప్రిన్సిపాల్ తో ఎగ్జామ్ కు సంబంధించి భద్రతాపరమైన చర్యలు అన్ని తీసుకోవాలని సూచనలు చేశారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలి

**- పరీక్ష నిర్వహణకు కేంద్రాలను గుర్తించండి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మే 4న జరిగే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 కి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు.నీట్ 2025 నిర్వహణ కోసం పరీక్షకేంద్రాల ఎంపికపైన, అలాగే అందులో ఉండాలిసిన సౌకర్యాల గురించి సోమవారం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 4న జరిగే నీట్ పరీక్షకోసం జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ముందుగా కనీసం 20 గదులు ఉండే ప్రభుత్వ పాఠశాలలను గాని, కళాశాలలను గాని ఎంపిక చేయాలని డిఈఓ రమేష్‌కు సూచించారు.మొత్తం 4కేంద్రాలు అవసరమని, విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనువుగా ఉండే ఫర్నిచర్, వెంటిలేషన్, తాగునీరు, సీసీటీవీలు, వికలాంగ అభ్యర్థులు వచ్చేందుకు ఇబ్బంది లేనటువంటి సరైన సదుపాయాలుగల 4కేంద్రాలను గుర్తించి క్షేత్ర స్థాయిలో కూడా పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏ.ఓ మన్సుర్, డిఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రామిని హరీష్ జన్మదినం సందర్భంగా అన్నదానం

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*

సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే రామిని హరీష్ జన్మదినం సందర్భంగా అతడి స్నేహితుడు మల్లిగారి రాజు అంబేద్కర్‌సేవాసమితి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు కరోనా కష్ట కాలంలో అంబులెన్స్ సర్వీస్‌లు, రక్తదానం, అన్నదానం, డెడ్ బాడీ ఫ్రీజర్‌బాక్స్ సేవలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారని, రామిని హరీష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ సేవా కార్యక్రమంలో మాడిశెట్టి సంతోష్, గుగులోత్ కనకరాజు, తేజావత్ గణేష్, ధర్మపురి శ్రీనివాస్, జి.కిషన్, ఎండి మాజీద్, ఎండి.సలీం, అంజద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## టెన్త్ ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్ మార్పులపై డీఈఓకు వినతి

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*

ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్ మార్పులపై డీఈఓ అదనపు అధికారికి సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హ్రుతిక్ మాట్లాడుతూ పదవ తరగతి ప్రీఫైనల్ పరీక్ష వేళల మార్పులను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఓవైపు ఎండలు బగ్గుమంటుంటే విద్యార్థుల తల్లిదండ్రులు ఒంటిపూట బడులు ప్రారంభిస్తే బాగుండునని అంటుంటే రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు మండుటెండలో మిట్ట మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో పరీక్షలు నిర్వహించడం ఎంతవరకు సరైన నిర్ణయం అన్నారు. వెంటనే రాష్ట్ర విద్యాశాఖ దీనిపై చర్చించి పరీక్షల షెడ్యూల్ టైమింగ్స్ మార్చాలని అన్నారు. లేనియెడల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన రాబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, ఉమర్, సాయి, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.



## సాగునీరు అందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమం

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ రూరల్, మార్చి3 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజు పంటలు ఎండిపోలేదని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన గుత్తి రాములు-మల్లమ్మ దంపతులకు చెందిన 10ఎకరాలు, గానుగు పహాడు గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ కు చెందిన 5ఎకరాలు ఎండిపోయిన వరి పొలాలను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఒక్కగంట కరెంట్ పోలేదని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ వందరోజుల పాలనలోనే రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంకు పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందించ లేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.



# స్కానింగ్ సెంటర్ల ప్రత్యేక తనిఖీ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ ఆదేశానుసారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నందుగల అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్లను స్పెషల్ డ్రైవ్ పీసీపీఎన్ డీ కమిటీ మెంబర్స్ ద్వారా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఆర్ ఆర్ డయాగ్నస్టిక్స్, లక్ష్మి డయాగ్నస్టిక్స్, కిరణ్ హాస్పిటల్, యోధ హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్ నందు స్కానింగ్ కేంద్రాలను పరిశీలించారు. డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గర్భవతుల స్కానింగ్ వివరాలను ఫారం ఎఫ్ రికార్డులను, స్కానింగ్ మిషన్ వివరాలను తనిఖీ చేశారు. స్కానింగ్ కోసం



వచ్చిన గర్భవతులకు లింగనిర్ధారణ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా వేస్తామన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 9 స్కానింగ్ సెంటర్లు ఉండగా 5 సెంటర్లను తనిఖీ నిర్వహించడం జరిగిందాన్నారు. మిగిలినవి నేడు నిర్వహిస్తామని తెలియ జేశారు. నిర్దేశించినటువంటి ఫార్మేట్ లో వీరి యొక్క డేటాను పొందుపరిచి ఆన్లైన్లో సబ్మిట్ చేయడం జరుగు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో డిఎంహెచ్వో డాక్టర్ మధుసూదన్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, ఉమెన్ తాసిల్దార్ శ్వేత, ఉమెన్ పోలీస్ ఆఫీసర్ శ్రీలత, సఖి కన్సల్టెంట్ గాయత్రి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

## కోట గుళ్ళలో భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి దంపతుల పూజలు

గణపురం మార్చి 03 ప్రభాతవార్త



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, సుచరిత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దంపతులను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ ఐ సాంబమూర్తి జన్మదిన సందర్భంగా అర్చకులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## రవి కుటుంబానికి అండగా ఉంటాం పరకాల డిపో మేనేజర్ రవిచందర్

### రవి కుటుంబానికి 30 వేల ఆర్థిక సాయం

గణపురం మార్చి 03 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన పుప్పాల రవి కుటుంబానికి అండగా ఉంటామని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచంద్ర అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలో రవి కుటుంబాన్ని ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి డిఎం పరామర్శించారు. ఈ సందర్భంగా దహన సంస్కారాల నిమిత్తం రూ. 30 వేల ఆర్థిక సాయాన్ని రవి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అకాల మృతి తమను కలిసి వేసిందని సౌమ్యుడిగా పేరున్న ఆయన మృతి చెందడం దురదృష్టకరమని ఆవేదన చేశారు. రాబోయే రోజు ల్లో వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి బాబురావు, ఏ డి సి రమణ తదితర ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు.

## పురాతన ఆలయాలకు పూర్వ వైభవం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

చిట్యాల, మార్చి 3 ప్రభాతవార్త :

పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని ఓడితల శ్రీ వేణుగోపాల స్వామి, రామలింగేశ్వర స్వామి, ఆలయాల్లో ధ్వజ స్తంభాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంత రం ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యు లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిట్యాల మార్కెట్ చైర్పర్సన్ గు మ్మడి శ్రీదేవి సత్యనారాయణ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి

రేగొండ, మార్చి 3 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి అన్నారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కోటంచ, జోగయ్య పల్లి, గుడేపల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పున్నం రవి, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయనేని సంపత్ రావు, నాయకులు పట్టేమ్ శంకర్ లు హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని కార్యకర్తలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థలే ఎన్నికల్లో అధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలుపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కోయిల క్రాంతి, నాయకులు కొమ్మరాజు భాస్కర్, పున్నం ప్రవీణ్, ఆయా గ్రామాల కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు రవి కుటుంబానికి అండగా ఉంటా

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, మార్చి 3 ప్రభాతవార్త :

ఇటీవల గోరి కొత్తపల్లి మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో అప్పుల బాధతో మృతి చెందిన మృతుడు రవి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. సోమవారం మృతుడు బండారు రవి యాదవ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించారు. మృతుడు రవి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇసకాయల నరసయ్య, కాంగ్రెస్ మండల నాయకులు చిగురు మామిడి కుమారస్వామి, నుదర బోయిన ఓం ప్రకాష్, పత్తి తిరుపతి, చిగురు మామిడి రాజు, కార్యకర్తలు ఉన్నారు.



## చిన్నకోడేపాక గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రేగొండ, మార్చి 3 ప్రభాతవార్త :



గొరికొత్తపల్లి మండలం చిన్నకోడేపాక గ్రామంలో 20022003 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున శ్రీలీలీ చిన్నకోడేపాక గ్రామంలో చాలా ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 22 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులు ఆనాటి చదివిన రోజులను, జ్ఞాపకాలను ఉపాధ్యాయులతో స్కూలుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు వారు చేస్తున్నటువంటి వృత్తిని, కుటుంబ వివరాలు ఒకరికొకరు పంచుకొన్నారు. రాబోయే రోజులలో మనమంతా ఒక కుటుంబం లాగా ఉండాలని ఏ స్నేహితునికి కష్టమొచ్చినా అందరం భరోసా ఇవ్వాలని అందరం కలిసి మెలిసి కొనసాగాలని విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాల్గొన్న గురువులు ఆనాడు చదువు నేర్పితే ఈరోజు జీవిత పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు సాంబలింగాచారి, నరేందర్ రెడ్డి, యాదగిరి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు జితేందర్, దేవేందర్ రెడ్డి, సురేష్, యాసీన్, సత్యనారాయణ, కొముర రెడ్డి, కుమారస్వామి, లక్ష్మి తో పాటు ఆనాటి అటెండర్ భాస్కర్, పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకోవడానికి మాలలు పోరాటం చేయాలి

రేగొండ, మార్చి 3 ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను అడ్డుకోవడానికి ప్రతి ఒక్క మాల సోదరులు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో మిలిటెంట్ పోరాటం చేయాలని మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నగంటి మధుకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రేపాక గ్రామంలో తెలంగాణ మాల పోరాట సమితి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మధుకర్ మాట్లాడుతూ షమిమి అత్తర్ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టడం లేదు అని ప్రశ్నించారు. మాలలను అణచి వేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. రాజ్యాంగ విరుద్ధంగా శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలలను అణిచివేస్తే ఊరుకోమని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి ప్రతి మాల సోదరుడు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## కోటగుళ్ల కు బంగారు అభరణాలు బహుకరించిన ఎన్ ఆర్ఐ దంపతులు

గణపురం మార్చి 03 ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు రూ. ఒక లక్ష 21 వేల విలువైన రెండు బంగారు గొలుసులను గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి జగన్ మోహన్ రావు ఉదయలక్ష్మి దంపతుల కూతురు, అల్లుడు అమెరికాలోని కాలిఫోర్నియా షానోజ్ లో నివాసం ఉంటున్న ఉయ్యూరు రామకృష్ణ శిల్పా చౌదరి దంపతులు సోమవారం స్వామివారికి అమ్మవారికి బహుకరించారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం బంగారు అభరణాలను స్వామివారికి అమ్మవారికి అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి బంగారు అభరణాలు అందజేసిన ఎన్ఆర్ఐ దంపతులకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# నాల్గవ నెంబర్ ప్లాట్‌ఫారం నిర్మించాలి

**-రైల్వేశాఖ అధికారులకు**

**ఎమ్మెల్యే మురళినాయక్ సూచన**



*మహబూబాబాద్ బ్యూరో,మార్చి3,ప్రభాతవార్త:* మూడవ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో నాల్గొవ ప్లాట్‌ఫారం నిర్మించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ రైల్వే అధికారులకు సూచించారు. సోమవారం మూడవ రైల్వేలైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రెండు ప్లాట్‌ఫారాలకు అధనంగా నాల్గవ ప్లాట్‌ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120మీటర్ల బేబీ ప్లాట్‌ఫారం మాత్రమే నిర్మించి ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడవ నెంబర్ ప్లాట్‌ఫారంపై రైలు ఎక్కాల్సి ఉంటుందని అన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయిలో ప్లాట్‌ఫారం ఉంటేనే పిల్లలు, వృద్దులు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ట్రైన్ వచ్చిన సమయంలో శ్రీనివాస టాకీస్ ఏరియాలో రద్దీ ఉంటుందని, అదనపు ప్లాట్‌ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని రైళ్లు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్‌భారత్ స్టేషన్‌గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌కు నాల్గవ ప్లాట్‌ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గంటా శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు రామగోని రాజు, శంతన్ రామరాజు, నారాయణ, మదన్‌గోపాల్‌లోయ, నర్సింహారావు, వీరు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



## కులగణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి

*మహబూబాబాద్ రూరల్,మార్చి3,ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన కులగణన సర్వేలో విధులు నిర్వహించిన ఉపాద్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ కోరారు. సోమవారం సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత నవంబర్ 6 నుండి 20వ తేదీ వరకు కుల గణన సర్వే నిర్వహించడం జరిగిందని, డాటా ఎంట్రీ కూడా పూర్తిచేయడం జరిగిందని ఈ సర్వేలో విధుల్లో పాల్గొన్న ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లుకు తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లించాలన్నారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, లింగారెడ్డి, శివకుమార్, శ్రీనివాస్, కొడూరి శ్రీనివాస్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో మోసపోయిన ప్రభుత్వ ఉద్యోగి

*మహబూబాబాద్ టౌన్,మార్చి3,ప్రభాతవార్త:*

సైబర్ నేరగాళ్ల వలలో ప్రభుత్వ ఉద్యోగి చిక్కుకున్నాడు. వివరాల్లోకి వెళితె బాధితుడు కోటూరు శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 9న 9870245125 నెంబర్ నుండి ఫోన్‌చేసి మేము సిఎస్‌టి కంపెనీ నుండి మాట్లాడుతున్నాము మీకు స్థలం ఉందా అని అడుగగా ఉన్నదనండంతో మాకు సెల్ టవర్ పెట్టుకోవడానికి లీజుకు ఇస్తారా అనడంతో ఒప్పుకున్నానని ప్రతి నెల రూ.లక్ష ఇస్తామని చెప్పారన్నారు. ఆ తర్వాత అగ్రిమెంట్ కోసం రూ.5వేలు పంపమనగా నా అకౌంట్ నుండి 5028100100016835 అకౌంట్ నెంబర్‌కు రూ.5వేలు పంపించానని అన్నారు. ఆ తర్వాత ఎన్ఒసి కోసం అధికారులు ఫోన్‌చేసి అడుగగా నేను ఇష్టపూర్తిగా ఒప్పుకున్నానని చెప్పగా ఇన్‌కాంటాక్స్ కట్టాలని చెప్పి రూ.40వేలు అడుగగా మళ్లీ పంపించడం జరిగిందన్నారు. మరల ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ రావడంతో నేను మోసపోయానని గ్రహించి సైబర్‌క్రైం టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి పిర్యాదు చేశానన్నారు. దీంతో టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ కేసు నమోదు చేసుకొని బాధితునికి న్యాయం చేస్తామన్నారు.

## స్త్రీ పురుష సమానత్వంకై మహిళలు పోరాడాలి

**-పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మ**

*బయ్యారం,మార్చి3,ప్రభాతవార్త:*

స్త్రీ,పురుష సమానత్వంకై మహిళలు పోరాడాలని పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని గంధంపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుడుం అనురాధతో కలసి ఆమె మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం కోసం, వెట్టుచాకిరి విముక్తి, అణిచివేతకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలన్నారు. దేశంలో బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేదన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న మహిళలకు న్యాయం జరిగే పరిస్థితి లేదన్నారు. కుల,మతం పేరుతో హిందూ మతోన్మాదం సృష్టిస్తూ దేశంలోని ప్రజలను వర్గాలకు విభజించి పాలిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై మహిళలు చతైన్యవంతమై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, రేణుక, రత్నం వెంకటమ్మ, జగతి, జీవిత, ప్రవళిక, సలేంద్ర, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ పరీక్షల్లో 144సెక్షన్

*మరిపెడ,మార్చి3,ప్రభాతవార్త:*



ఈ నెల 5నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల్లో 144సెక్షన్ విదించనున్నట్లు మరిపెడ ఎస్సై బొలగాని సతీష్, తాహశీల్దార్ దొడ్డారపు సైదులు తెలిపారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని మోడల్‌స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్ధిని విద్యార్థులు ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు వ్రాయాలన్నారు. మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడితే సహించేది లేదని పరీక్షకు అరగంట ముందు నుండే పరీక్షహాలులోకి అనుమతించబడుతుందన్నారు. మొబైల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని, పరీక్ష కేంద్రానికి 100మీటర్ల లోపు ఎలాంటి జీరాక్స్ సెంటర్లు తెరువడానికి వీలులేదన్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, అద్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మరిపెడ,మార్చి3,ప్రభాతవార్త:*



1983-84సంవత్సరంలో మరిపెడ ప్రభుత్వ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 41సంవత్సరాల తర్వాత సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించి గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పించిన ఉపాద్యాయులను శాలువాలతో సన్మానించి పాదాభివందనాలు చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకటై చదువుకునే రోజులను గుర్తుచేసుకుంటూ ఆనందంగా పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకున్నారు. ఉప్పల సత్యనారాయణ, తొట్టి సత్యం, కాపర్తి రవి, విజయ, జెఎన్‌టియు కాలేజ్ ప్రిన్సిపల్ బి.బాల, శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మేనల్లుడి మృతి

*కురవి,మార్చి3,ప్రభాతవార్త:*



ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మేనల్లుడు, పెద్దతండా మాజీ ఉపసర్పంచ్ గుగులోతు విజయ్ కుమారుడు గోవింద్ హైద్రాబాద్‌లో ప్రమాదవశాత్తు మరణించారు. సోమవారం పెద్దతండాలో గోవింద్ భౌతికకాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ జెడ్పి చైర్‌పర్సన్ కుమారి ఆంగోతు బిందు, మాజీ సర్పంచ్ వనజశ్రీరామ్, సతీష్ రాథోడ్, మన్యుప్యాట్నీ, జగదీష్‌నాయక్, రఘురాం, వెంకట్‌గౌడ్‌లు ఉన్నారు.

## ఆత్మహత్యకు పాల్పడ్డ వివాహిత

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి3,ప్రభాతవార్త:*

ఒడిషా రాష్ట్రానికి చెందిన మహిళ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన ఈ నెల 1న మహబూబాబాద్‌లో చోటుచేసుకుంది. సదరు మహిళ తండ్రి ప్రద్యుం మాలిక్ తెలిపిన వివరాల ప్రకారం నా కూతురు చంద్రమ మాలిక్ గతంలో బొంబాయిలో పనిచేసిది. గత సంవత్సరం క్రితం మా ఇంటికి వచ్చి 8నెలల క్రితం బొంబాయి వెళ్లి తిరిగి వచ్చే క్రమంల కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో మా రాష్ట్రానికి చెందిన అనిల్‌కుమార్‌దాస్ పరిచయం కాగా ఆ పరిచాయం కాస్తా ప్రేమగా మారింది. వారు గత సంవత్సరం డిసెంబర్ 12న ప్రేమ వివాహం చేసుకొని మహబూబాబాద్‌లో కాపురం పెట్టారు. ఇటీవల మేం ఫోన్ చేయగా మేము బాగానే ఉంటున్నామని చెప్పిందని అల్లుడు కూడా ఫోన్ మాట్లాడి ఇంట్లో ఏమి పనిచేయడంలేదు మీరు అయిన చెప్పండని అనడంతో మేము కూతురుకు నచ్చచెప్పామని తెలిపారు. ఈ క్రమంలో ఇంట్లో పనిచేయాలంటే భర్తతో గొడవపడి ఈ నెల 1వ తేదీన అల్లుడు పనికిపోయి సాయంత్రం 6గంటలకు వచ్చి చూడగా మా కూతురు చంద్రమ మాలిక్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉందన్నారు. మా కూతురు మరణంపై ఎవరి మీద అనుమానం లేదని తెలిపారు. దీంతో టౌన్ సిఐ దేవేందర్ కేసు నమోదు చేసుకున్నారు.

## కన్నుల పండుగగా స్వామివారి రథోత్సవం

*కురవి,మార్చి3,ప్రభాతవార్త:*



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి రథోత్సవాన్ని సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. రథోత్సవంలో భాగంగా స్వామివారికి, అమ్మవారికి గణపతిపూజ, పుణ్యాహవచన, మండపారాధన, వాస్తు పూజ, వాస్తు హోమం, దిష్టిగుమ్మం పూజలు నిర్వహించారు. స్వామివారి, అమ్మవారి ఉత్సవ మూర్తులను వివిధ అలంకరణతో రథంపై వేంచేయించి ఆలయం నుండి గ్రామపంచాయతీ వరకు రథాన్ని తీసుకెళ్లి గ్రామప్రజల దర్శనార్థం ఉంచగా ప్రజలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి, అమ్మవారికి మంగళహారతులు నిర్వహించి ఊరేగింపుగా దేవస్థానం వద్దకు తీసుకొచ్చి ఉత్సవ ద్వారం గుండా ప్రవేశంచేయించారు. ఈ రథోత్సవంలో కళాకారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, దొంగల జనార్ధన్‌రెడ్డి, ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, శ్రీనివాసులు, విగ్నేష్ అభిలాష్, విజయ్, పుణ్యమూర్తి, రవిజేత, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్, సమ్మయ్య, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీరు అందించాలని వినతి : బిజేవైఎం

నెల్లికుదురు,మార్చి 3, ప్రభాతవార్త

మహబాద్ జిల్లా కేంద్రానికి డిబిఎం 48 10అర్అ కాలువ ద్వార సాగునీరు అందించాలని కోరుతే ఇరిగేషన్ డిప్యుటి ఇఎన్సీ శ్రీనివాస్‌కు హైద్రాబాద్‌లో వినతిపత్రం అందచేసినట్లు మహబాద్ బిజెపి జిల్లా అద్యక్షులు వెంకటేశ్వర్లుతో కలిసి నెల్లికుదురు మండలానికి చెందిన బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్‌లాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహబాద్ జిల్లా కేంద్రానికి ఎస్సారెస్పీ కాలువద్వార సాగునీరు అందించే డిబిఎం 48 10అర్అ కాలువ పూర్తిగా



పిచ్చిమొక్కలు,చెత్తా చెదారంతో నిండి ఉండటం వలన రైతులకు నీరు అందటం లేదన్నారు. తక్షనమే సంబందిత అధికారులు కాలువలో పూడికతీత పనులు చేపట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విదంగా నెల్లికుదురు మండలంలోకి వచ్చేసరికి కాలువల్లో నీరు రావడం లేదన్నారు. నెల్లికుదురు మండలంలోని మదనతుర్తి వరకు వెళ్ళుకాలువకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టి రైతులు పంటలకు నష్టంలేకుండా చూడాలన్నారు. మానుకోట పార్లమెంట్ కన్వీనర్ సింగారపు సతీష్, చీకటి మహేష్, సందీఫ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా మరిపెడ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా మూడు శ్రీకుమార్**

**-ప్రధాన కార్యదర్శిగా మొగులగాని మహేందర్**

మరిపెడ,మార్చి3,ప్రభాతవార్త:

మరిపెడ మండలకేంద్రంలో సోమవారం జర్నలిస్ట్ కాలనీలో సమావేశమై మీడియా సభ్యులు నూతన ప్రెస్‌క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బోడ నాగేందర్, అధ్యక్షులుగా మూడు శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శిగా మొగులుగాని మహేందర్,



కోశాధికారిగా శ్రీనివాస్‌రాజులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్, బానోత్ ప్రవీణ్‌నాయక్, గండి నాగరాజు, సహాయ కార్యదర్శులు బాశిపంగు వెంకన్న, చిలువేరు ఉపేందర్, సమాచార కార్యదర్శి చింత వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ శ్రీనివాస్, ఈసి మెంబర్‌లుగా దేవరశెట్టి లక్ష్మినారాయణ, పులుసు సతీష్, షేక్ యాకుబ్, ఎం.డి అప్జల్‌ఖాన్, అలువాల ఉమేష్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి శ్రీశైలం, గంధసిరి రవిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీకుమార్ మాట్లాడుతూ మా కమిటీ ఎన్నికకు సహకరించిన ప్రతి మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి శ్రేయస్సు కోసం పాటుపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు 25మంది పాల్గొన్నారు.

# తనికాకు సేకరణ ప్రభుత్వమే చేపట్టాలి

బయ్యారం,మార్చి3,ప్రభాతవార్త:

మండలంలో 2025సంవత్సరంలో తునికాకు టెండర్ల ప్రక్రియ నేటికి పూర్తిచేయనందున ఆదివాసి ప్రాంత ప్రజలు జీవనోపాధి కోల్పోయే ప్రమాధం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనిట్లలో టెండర్లను పూర్తిచేసి సకాలంలో తునికాకు ప్రూనింగ్ పనులు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఫారెస్ట్ రేంజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సంబందిత వినతిపత్రాన్ని డిఆర్ఓ ఉమారాణికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తునికాకు సేకరణలో సవతితల్లి ప్రేమ




చూపిస్తూ ఆదివాసి ప్రాంత ప్రజలకు జీవనోపాదిగా ఉన్న తునికాకు సేకరణకు నేటి వరకు టెండర్లు పూర్తిచేయకుండా కాలయాపన చేస్తూ కాంట్రాక్టర్‌లు ముందుకు రావడంలేదని సాకులు చెబుతున్నారన్నారు. అదేవిధంగా 50ఆకుల తునికాకు కట్టకు రూ.6చెల్లించాలని ఇతర పనులకు 30శాతం అదనంగా పెంచాలని, తునికాకు సేకరణలో ప్రమాదవశాత్తు వ్యక్తి మరణిస్తే రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పాక్షికంగా గాయాలపాలైతే రూ.2లక్షలు చెల్లించాలని, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు మోకాళ్ల మురళికృష్ణ, జిల్లా నాయకులు ఎం.యాకన్న, మండల కార్యదర్శి తోకల వెంకన్న, కార్యవర్గ సభ్యులు గుండెబోయిన లింగమల్లు, నరాల ఐలయ్య, వీరబోయిన ఐలయ్య, భగవాన్, మహహ్మద్, వీరభద్రం, భీముడు, శ్రీనివాస్, బిక్షం పాల్గొన్నారు.

# పునాది అభ్యసనంపై దృష్టిసారించాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందరరెడ్డి**

మహబూబాబాద్ రూరల్,మార్చి3,ప్రభాతవార్త:

నూతన ఉపాద్యాయులు పునాది అభ్యసనంపై దృష్టిసారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. డిఎస్సి-2024ఎస్‌జిటి ఉపాద్యాయులకు మూడు రోజుల పాటు నిర్వహించిన ఇండక్షన్ శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొనిన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలంటే ఉపాద్యాయులు నిరంతరం తర వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విద్యార్థులకు గుణాత్మకమైన, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.



ప్రభుత్వపాఠశాలలో చదివే బడుగు బలహీన వర్గాల పిల్లల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని అన్నారు. మౌలిక సామార్థ్యాల పెంపు, మాతృభాష, ఆంగ్లభాష, గణిత, సూక్ష్మ బోధన అంశాలలో నైపుణ్యా లను వృద్ధిపర్చుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ ఎం.అజాద్ చంద్రశేఖర్, డిఆర్పిలు ప్రవీణ్‌కుమార్, నాగముణి, రమేష్, వీరన్న, ఓంకార్, యాదగిరి, ప్రవీణ్, శివప్రసా ద్, లక్ష్మినారాయణ, సారంగం, సిఆర్‌పిలు రజిని, లింగమూర్తిలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త



## ఆర్థిక సహాయం అందచేత

నెల్లికుదురు,మార్చి 3, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన ఆకుల ప్రభాకర్ తల్లి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందటంతో,సోమవారం కాంగ్రేస్ పార్టీ నాయకులు ఆకుతోట సతీష్ వారి కుటుంబాన్ని పరమార్శించిన అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో వెన్నం క్రాంతి, కుమ్మరికుంట్ల మౌనేందర్, కొంపల్లి శ్రీశైలం, గొట్టిముక్కుల నరేందర్, రావుల సతీష్, లింగమూర్తి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

తొర్రూరు,మార్చి 03,ప్రభాతవార్త



మున్సిపల్ కార్మికురాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముదేవేందర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాడిని కేసముద్రం మున్సిపాలిటీ లో పారిశుధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న కొమ్ము యాదమ్మ పై దాడి చేసిన సింగారపు కవిత పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులు ఉదయం నిద్ర లేచింది మొదలు పరిసరాలను పరిశుభ్రత ఉంచుటలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎనలేనిదని అటువంటి పారిశుధ్య కార్మికులపై చేయి చేసుకుని రక్తం వచ్చేటట్టు కొటిన సింగారపు కవిత పై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు మున్సిపల్ కమిషనర్ స్పందించి కార్మికురాలికి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. లేని పక్షంలో సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. బాధితురాలు పక్షాన నిలబడ్డ మున్సిపల్ కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.

## కాలువల ద్వారా పంటలకు నీరందించాలి

చిన్నగూడూరు,మార్చి3,ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల చెరువులను ఎస్సారెస్పి కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ఎల్‌హెచ్‌పిఎస్



జిల్లా అధ్యక్షుడు ఆంగోతు చందులాల్, సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ఇరిగేషన్ ఎస్సి నర్సింహరావుకు సంబందిత వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఎస్సారెస్పి కాలువల ద్వారా చెరువులను నింపాలని, బావుల్లో భూగర్భజలాలు తగ్గిపోతున్నాయన్నారు. భూగర్భ జలాలు పడిపోవడంతో పంటపొలాలకు నీరు అందక పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయన్నారు. వెంటనే స్పందించి రైతులకు నీళ్ల వదలాలని కోరారు. ఈ కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కన్వీనర్ బోడ చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుంటుంబాన్ని పరామర్శ

ఇనుగుర్తి ప్రభాతవార్త మార్చి 3



ఇటీవల అనారోగ్యంతో మండల వార్త రిపోర్టర్ గండు రమేష్ తల్లి గండు సత్తమ్మ మృతి చెందగా సోమవారం మండల కేంద్రంలోని వారి నివాసంలో దశ దిన కర్మ నిర్వహించగా ఆ కార్యక్రమానికి జిల్లాలోని వార్తా దినపత్రిక ఆర్ సి లు పలు మండల రిపోర్టర్లు ఈ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి గండు నాగయ్యా, గండు రమేష్, గండు లక్ష్మణ్ కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఆర్సి వెంకటేశ్వర్లు, గూడూరు ఆర్సి సత్యనారాయణ, మండల రిపోర్టర్లు వినోద్ రెడ్డి, చక్రధర్, సాగర్, సత్యనారాయణ, సురేందర్, తదితరులున్నారు.




# ఐదు కేజీల గంజాయి పట్టివేత

## బైకు, మొబైల్ ఫోన్స్ స్వాధీనం

## ఇద్దరిపై కేసు నమోదు

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు గూడూరు సిఐ జి సూర్యప్రకాష్ తెలిపారు. ఈమేరకు సోమవారం సదరు వివరాలను విలేకరులకు వెల్లడించారు. ముందస్తు సమాచారం మేరకు మండలంలోని మట్టెవాడ క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టగా ఒక ద్విచక్రవాహనంపై మహబూబాబాద్‌కు తరలిస్తున్న ఐదు కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. దిని విలువ రూ.2.72 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. గంజాయిని తరలిస్తున్న గూడూరుకు చెందిన దామెర అలియాస్ మేడ సుజిత్, మండలంలోని పొనుగోడు శివారు టేకులతండాకు చెందిన ఆటో డ్రైవర్ భూక్యా మనేష్‌లను అరెస్టు చేసి వారి నుండి గంజాయితో పాటు వారు ఉపయోగించిన ద్విచక్రవాహనం, రెండు మొబైల్‌ఫోన్స్ సీజ్ చేసినట్లు తెలిపారు. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని



సీలేరు నుండి గంజాయి గూడూరుకు తీసుకువచ్చి దానిని మహబూబాబాద్‌లో విక్రయించేందుకు వెళుతున్న క్రమంలో పట్టుబడినట్లు తెలిపారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని, గంజాయి, డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారమివ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి వినియోగించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎఎస్ఐ బిచ్చానాయక్, పిసిలు రాజేష్, ప్రణీత్, అప్రు, సుధాకర్, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిఎస్‌యుటిఎఫ్

## జిల్లా కార్యదర్శిగా రమేష్

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



టిఎస్‌యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని భూపతిపేట పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బోడ రమేష్ నియామకమయ్యారు. ఈమేరకు సోమవారం పాఠశాల హెచ్ఎం బొల్లం గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రమేష్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల గురించి సంఘం ద్వారా ప్రభుత్వ ధృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ కృష్ణమూర్తి, నీరజ, మల్లారెడ్డి, వసంత, కీర్తి పాల్గొన్నారు.

# హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*

ఎజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే ప్రయత్నం చేసే వారిపై ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ భూమి హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పొడుగు రామారావు కోరారు. ఎజెన్సీ గిరిజన గ్రామంగా కొనసాగుతున్న గూడూరు గ్రామాన్ని షెడ్యూలు గ్రామాల జాబితా నుండి తొలిగించాలని ఈ ప్రాంత గిరిజనేతరులు చేస్తున్న ప్రయత్నం సరైందికాదన్నారు. రాజ్యాంగబద్ధమైన ఆదివాసీ హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎజెన్సీ ప్రాంతాలకు వలసవచ్చిన లంబాడీలు ఆదివాసీలకు వర్తించే చట్టాలు మావే అని చెప్పుకుంటున్నారని, కొంతమంది 1/70 పేరుతో గిరజనేతరులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ బద్ధంగా ఆదివాసీలకు అమలు కావాల్సిన గిరిజన చట్టాలను లంబాడీలకు వర్తింపచేయరాదని ఆయన కోరారు.

# మృతుల కుటుంబాలకు మాజీ ఎంపిపి పరామర్శ

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



గూడూరుకు చెందిన నీలం వీరయ్య, మండలంలోని పడమట తండాకు చెందిన తోప్యానాయక్‌లు సోమవారం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ పరామర్శించారు. మృతదేహాలపై పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల కొరకు తన వంతుగా ఆర్థికసాయమందించారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో స్వయంపాలన దినోత్సవం

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు సీనియర్ విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారమెత్తి తరగతి గదుల్లో పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సదాశివ మాట్లాడుతూ స్వయంపరిపాలన దినోత్సవం ద్వారా ఉపాధ్యాయుల వృత్తి, భాధ్యతల గురించి విద్యార్థులకు అవగతమవుతుందన్నారు. విద్యాశాఖ అధికారులుగా, హెచ్ఎం, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ఉపాధ్యాయుల అభినందనలు పొందారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

*గూడూరు, మార్చి 3, ప్రభాతవార్త*



యువత డ్రగ్స్, గంజాయి, మద్యం, గుడుంబా, గుట్కా సేవనం వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, తద్వారా తమ బంగారు భవిశ్యత్తులను పాడు చేసుకోవద్దని గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి కోరారు. గూడూరులోని ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి నిర్వహించిన పోలీస్ జాగృతి కళాజాతలో ఆయన మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, గుడంబా తయారీ, సేవనం చట్ట విరుద్ధమని, ఇలాంటి వాటికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మూఢ నమ్మకాలను ప్రోత్సహించవద్దన్నారు. ఇలాంటి నమ్మకాల పట్ల ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాల వినియోగం, మూఢ నమ్మకాల వల్ల ప్రజలకు జరిగే నష్టాల గురించి కళాజాత కళాకారులు తమ కళారూపాల ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ బిచ్చానాయక్, కళాబృందం కళాకారులు పాల్గొన్నారు.

# పరీక్షాప్యాడ్స్ పంపిణి చేసిన ఉపాధ్యాయురాలు

*కేసముద్రం, మార్చి 3, ప్రభాతవార్త*



వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లినప్పటికీ తాను అప్పటి వరకు పని చేసిన పాఠశాల విద్యార్థుల పట్ల తన ప్రేమను ప్రదర్శించింది ఓ ఉపాధ్యాయురాలు. తన స్వంత ఖర్చుతో 70 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ బహుకరించింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కల్వల ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన ఒంటెల సుమలత ఇటీవల స్పౌజ్ క్యాటగిరిలో వరంగల్ జిల్లా గీసుగొండ పాఠశాలకు బదిలీపై వెళ్లింది. కాగా సోమవారం పాఠశాలలో ఆమెకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సుమలత కల్వల పాఠశాల విద్యార్థులకు 70 పరీక్షా ప్యాడ్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మీఓ కె యాదగిరి, కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్ మాట్లాడుతూ సుమలత కల్వల పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం కల్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయులు గోపి, స్వరూప, హరికృష్ణ, శ్రీదేవి, మోహనకృష్ణ, సిబ్బంది శోభ, జ్యోతి, రమ పాల్గొన్నారు.

# కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి

*కేసముద్రం, మార్చి 3, ప్రభాతవార్త*



జిల్లాలోని వివిధ గ్రానైట్ క్వారీల్లో పని చేస్తున్న కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేసారు. ఈమేరకు కేసముద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ క్వారీలలో వివిధ విభాగాల్లో, వివిధ క్యాటగిరిల్లో కార్మికులుగా పని చేస్తున్నారని, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పని చేసే కార్మికులకు కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు అవసరమైన హెల్మెట్లు, గ్లాసులు, మాస్కులు, సేఫ్టీషూలు వంటి వాటిని ఇవ్వకుండా పని చేయిస్తున్నారని ఆరోపించారు. కార్మిక చట్టాలకు సంబంధించిన నిబంధనలను పాటించడం లేదన్నారు. అనుమతులు లేనప్పటికీ భారీ పేలుళ్లతో బండరాళ్లను పగలగొడుతున్నారని, దీని వల్ల చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో సామాగ్రి కదులుతూ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. కొన్ని ఇళ్ల గోడలకు పగుళ్ల కూడా వస్తున్నాయన్నారు. కార్మిక చట్టాల ఉల్లంఘనపై ఎవరికి ఫిర్యాదు చేయాలో ఆ అధికారుల వివరాలను ప్రతి క్వారీలో బోర్డుల ద్వారా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. కార్మికుల రక్షణ చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మైనింగ్ ఎడికి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాటోతు బిచ్చానాయక్ పాల్గొన్నారు.

## సాగునీటి కొరత రాకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



సాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతోకలిసి పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగునీరు, రెసిడెన్షియల్ స్కూల్స్ పనితీరు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని, రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణ సమర్థవంతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సాగునీరు నిర్వహణ రెసిడెన్షియల్ హాస్టల్స్ పనితీరు సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్లాస్టిక్‌ను నిరోధించాలన్నారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వాట్సాఫ్ గ్రూప్ ద్వారా సాగునీటి నిర్వహణతీరు ఎప్పటికప్పుడు తెలుపాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నీటిపారుదలశాఖ అధికారి సుధీర్, విద్యుత్‌శాఖ అధికారి వేణుమాధవ్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతరం పర్యవేక్షణ చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల వద్ద ఇసుక లభ్యత, అనుమతుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వడం, నూతన రీచ్‌లు ఏర్పాటు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై రెవెన్యూ, మైనింగ్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పటిష్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. అనుమతులు లేని ఇసుక తవ్వకాలను కఠినంగా అరికట్టేందుకు రెవెన్యూ, పంచాయతి రాజ్, పోలీస్, రవాణా శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిరంతరం తనిఖీలు జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రవాణా జరుగు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలలో ఉన్న ఇసుక లభ్యతపై ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకుప్రతిపాదనలు పంపాలని జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. అక్రమ రవాణా జరిగినట్లయితే వాహనాలను సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఇసుక అక్రమంగా తరలిస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఏడి జయరాజు, టిజిఎండిసి పిఓ శ్రీకాంత్, డిపిఓ నారాయణ రావు , ఇరిగేషన్ ఈఈలు పరశురాం, యాదగిరి, తిరుపతి, ఆర్డిఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యకారదర్శి శాంతికుమారి**

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి3,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో చివరి ఆయకట్టు వరకు నీరందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వారు మాట్లాడుతూ రాబోయే పది రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటిసరఫరా పర్యవేక్షించాలన్నారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూడాలన్నారు. యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమన్నారు. రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, అట్టి నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. యాసంగిలో 77లక్షల ఎకరాల్లో పంట సాగు జరుగుతుందని ముఖ్యంగా వరి పంట 54.82లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత యేడాది కంటే 2లక్షల 70ఎకరాల వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందన్నారు. ఎస్సారెస్పి, ఎస్సారెస్పి స్టేజ్-2 నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్, కల్వకుర్తి, ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంటపొలాలకు సాగునీరు అందాలన్నారు. సాగునీరు సరఫరా, పంటల పరిస్థితులపై ప్రతికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగునీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ల తనిఖీ తర్వాత పరిస్థితుల్లో మార్పు వచ్చాయని, ఆహార నాణ్యత పెరిగిందని, మెనూ పక్కాగా అమలవుతుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పో, వీరబ్రహ్మచారిలు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలను రెగ్యులర్‌గా చెక్‌చేయాలని, జిల్లాలోని ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్‌లను తనిఖీ చేసేందుకు టాస్క్‌ఫోర్స్ తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాబోయే పది రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**యాసంగి పంటల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి**

**ఎత్తిపోతల పథకాలకు వ్యవసాయానికి విద్యుత్ ఆటంకం కల్పించొద్దు**

**గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేపట్టాలి.**

**పిల్లలకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలి.**

**రిజర్వేయర్ల నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి.**

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 03 ప్రభాతవార్త:*



రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని, యాసంగి పంటల సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాసంగి పంటలకు సాగునీటి సరఫరా, గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు, ప్లాస్టిక్ ఫ్రీ, తదితర అంశాల పై జిల్లా కలెక్టర్లతో చర్చించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ... ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్ల నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. గురుకులాల్లో రెగ్యులర్ గా తనిఖీలు చేస్తూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, పంటలను సంరక్షించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకొని రాబోయే 10 రోజుల పాటు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మి నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- డీఐఈవో జితేందర్‌రెడ్డి**

*జనగామ టౌన్, మార్చి3 ప్రభాతవార్త :*

ఈనెల 5వ తేదీ నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జితేందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే పరీక్షలకు ప్రథమ సంవత్సర విద్యార్థులు 4251మంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 4694 మంది, మొత్తంగా 8945 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల కొరకు మొత్తం 17పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పరీక్షాకేంద్రాలలో సీనియర్ పర్యవేక్షకులు, శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా సిట్టింగ్స్ స్క్వాడ్‌ను కూడా నియమించామని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే అనగా ఉదయం ఎనిమిదిన్నర గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆయా సమయాల్లో ఆర్టీసీ బస్సులు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, వైద్య శిబిరం ఏర్పాటు వంటివి చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను బిఐఈ లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెల్‌ఫోన్లు గాని ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయాల్లో 144సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్షలువ్రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా అన్నివిధాల ఏర్పాట్లు చేపట్టామన్నారు.

## కేయూ దూరవిద్యలో ప్రామాణిక పుస్తకాలు

**- ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్ ప్రొ.బి.సురేష్‌లాల్**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 3 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం ప్రామాణిక పుస్తకాలను ప్రచురిస్తుందని, అభ్యర్థులందరూ వాటిని సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని కేయూ ఎస్‌డిఎల్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సురేష్ లాల్ ఉద్బోధించారు. సోమవారం కేయూ దూరవిద్య కేంద్రంలో కేయూ ఆర్ట్స్ కోర్సులు కోఆర్డినేటర్ డాక్టర్ కొట్టె భాస్కర్ నేతృత్వంలో కొత్త తెచ్చిన సెమిస్టర్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్‌లాల్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ ఈ సంవత్సరం నుంచి డిగ్రీ, పీజీ కోర్సుల్లో సెమిస్టర్ విధానంని తీసుకువచ్చిందన్నారు. సెమిస్టర్ కోర్సులకు అనుగుణంగా నిపుణులైన ప్రొఫెసర్లు, అధ్యాపకులతో ప్రామాణిక గ్రంథాలను వెలువరించినట్లు తెలిపారు. కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకున్న ప్రతివిద్యార్థికి ప్రామాణిక పుస్తకాలను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతిలో అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. అడ్మిషన్లకు ఈనెల 24వరకు అపరాధ రుసుము లేకుండా గడువు ఉందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు కేయూ దూరవిద్య కేంద్ర వెబ్సైట్లో చూడాలని సూచించారు. ఎస్‌డిఎల్‌సిఇ కోఆర్డినేటర్ డాక్టర్ కొట్టె భాస్కర్, బుక్స్ స్టోర్స్ ఇన్చార్జి డాక్టర్ తాటికాయల కుమార్ తదితరులు పాల్గొన్నారు.